teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 252 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 16 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## హైకోర్టుకు నియామకం కానున్న మరో 4కొత్త న్యాయమూర్తులు



హైదరాబాద్, జనవరి 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త న్యాయమూర్తులు నియామకం కానున్నారు. వీరిలో జస్టిస్ రేణుక, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్‌రావు ఉన్నారు. వీరి నలుగురి పేర్లను సుప్రీంకోర్ట్ కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. కాగా తెలంగాణ హైకోర్ట్ చీఫ్ జస్టిస్ గా జస్టిస్ సుజోయ్ పాల్ ను నియమిస్తూ మంగళవారం రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువరించిన సంగతి తెలిసిందే.

## యూజీసీ నెట్ పరీక్షల రీ షెడ్యూల్డ్

02

జనవరి 21, 27 తేదీల్లో నిర్వహింస్తున్నట్లు ప్రకటన



02

## తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ నీళ్ల పంచాయితీ

మరిన్ని నీళ్లు కావాలని రేవంత్ సర్కార్ డిమాండ్



## లబ్ధిదారుల ఎంపికలో నిమగ్నం



26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..

ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లోకి..

కొత్త రేషన్ కార్డుల మంజూరు

21నుంచి గ్రామ, పట్టణ గ్రామసభలు

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు మరిన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నది.

## సమస్యల పరిష్కారానికి నడుం బిగించిన సర్కార్

కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్, జనవరి 15 (తీన్మార్ న్యూస్): గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. జిల్లాల వారీగా విలేజెస్‌లో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో నడుస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కడ ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే తీర్చేలా చర్యలు చేపట్టాలని ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు

మిగతా 2 లో

## పండగ పూట మాజీ మంత్రి కేటీఆర్‌కు బిగ్ షాక్

విచారణ జరగాలని కోర్టు అభిప్రాయం వ్యక్తం

హైకోర్టు ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం

పండగ పూట తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఫార్ములా ఈ-రేసు కేసులో హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టు లో ఎస్ఎల్పీ వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ పిటిషన్‌పై తాజాగా సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. దీంతో బేలా ఎం. త్రివేది ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది.



హైదరాబాద్, జనవరి 15 (తీన్మార్ న్యూస్): ఈ కేసులో పూర్తి స్థాయిలో విచారణ జరగాలని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. హైకోర్టు ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీంతో క్వాష్ పిటిషన్‌ను కేటీఆర్ విత్ డ్రా చేసుకున్నారు. ఈ మేరకు గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

మిగతా 2 లో



## ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలి

కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కోరిన రాష్ట్ర మంత్రి శ్రీధర్

న్యూ ఢిల్లీ, జనవరి 15 (తీన్మార్ న్యూస్): పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వరం - మంథని - రామగిరిని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న శ్రీధర్ బాబు బుధవారం

మిగతా 2 లో

## ఆ పార్టీ మాకు నేర్పించాల్సిన అవసరమేం లేదు

చట్ట ప్రకారమే మా ప్రభుత్వం ముందుకెళ్తోంది

బీజేపీ జూటా మాటలు చెబుతున్న పార్టీ

ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



న్యూ ఢిల్లీ, జనవరి 15 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని

మిగతా 2 లో



## ఢిల్లీలో గాంధీ భవన్‌ను ప్రారంభించిన సోనియా గాంధీ

.. వివరాలు 2లో

## చైనా మాంజాపై సీపీ సీవీ ఆనంద్ కీలక వ్యాఖ్యలు

త్వరలో ఈ-కామర్స్ గోడౌన్స్ రైడ్స్ చేస్తాం



.. వివరాలు 2లో


## సీఎం రేవంత్ రెడ్డి వీదేశీ పర్యటన షెడ్యూల్ ఖరారు

ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు

హైదరాబాద్, జనవరి 15 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీదేశీ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయ్యింది. దీని కోసం అధికారుల అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే సీఎం రేవంత్ వీదేశీ పర్యటన వివరాలు ఇలా



మిగతా 2 లో




## ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించిన విద్యామండలి

హైదరాబాద్, జనవరి 15 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు బిగ్ అలర్ట్ ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. వివిధ ప్రవేశ పరీక్షలకు ఉన్నత విద్యామండలి ప్రకటించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు జరగనున్న వివిధ రకాల ప్రవేశ

మిగతా 2 లో

# లబ్ధిదారుల ఎంపికలో నిమగ్నం



హైదరాబాద్, జనవరి 15 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు మరిన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నది. ఈనెల 26వ తేది నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు కొత్త రేషన్ కార్డులను మంజూరుచేయనున్నారు. ఆయా పథకాల కోసం ప్రభుత్వం డిసెంబరు 26 నుంచి జనవరి 8వ తేదీ వరకు గ్రామ, పట్టణ సభలను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో అర్హులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో మొదటి విడత ఇంటి స్థలం ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేయనున్నారు. ప్రధానంగా గుడిసెలో ఉన్న వారికి, పాత ఇళ్లపై టార్పాలిన్లు కప్పి ఉన్న గృహాల కుటుంబాలకు, అనాథలు, వితంతువులు, ఒంటరి మహిళలు, ఎలాంటి భూమి లేని వ్యవసాయ కూలీలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్, సఫాయి కర్మచారి, అట్టడుగున ఉన్న గిరిజనులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే రైతు భరోసాను రాళ్లు, రప్పలు కలిగిన భూములకు, రియల్ ఎస్టేట్ కోసం వెంచర్లు చేసిన భూములకు, ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం సేకరించిన భూములకు గాకుండా పంటలను సాగుచేసే భూములు కలిగిన రైతులకే ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున రెండు పంటలకు కలిపి 12 వేల రూపాయలు ఇవ్వనున్నారు. ఎలాంటి భూపరిమితి విధించకుండా రైతు భరోసా పథకాన్ని అమలు చేయనున్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖాధికారులు కలిసి సాగు భూములను గుర్తించి ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ మేరకు ఆ శాఖాధికారులు కసరత్తు చేస్తున్నారు.

## యూజీసీ నెట్ పరీక్షల రీ షెడ్యూల్డ్

న్యూ ఢిల్లీ, జనవరి 15 (తీన్మార్ న్యూస్): యూజీసీ నెట్-2025 పరీక్షలను నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ సంక్రాంతి పండగ నేపథ్యంలో వాయిదా వేసిన సంగతి తెలిసిందే. జనవరి 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేసింది. ఈ క్రమంలో పలు సబ్జెక్ట్ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ పరీక్షలను జనవరి 21, 27 తేదీల్లో నిర్వహించేందుకు రీషెడ్యూల్ చేసినట్లు యూజీసీ ప్రకటించింది. ఈ తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు నిర్వహించనుంది. ఈ మేరకు పరీక్షల రీ షెడ్యూల్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. జనవరి 21వ తేదీన ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్, మలయాళం, ఉర్దూ, లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్, క్రిమినాలజీ, ట్రైబల్ అండ్ రీజనల్ ల్యాంగ్వేజ్/ లిటరేచర్, ఫోక్ లిటరేచర్, కొంకణీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ సబ్జెక్టుల్లో ఉదయం సెషన్‌లో పరీక్షలు జరగనున్నాయి. ఇక జనవరి 27వ తేదీన సంస్కృతం, మాస్ కమ్యునికేషన్ అండ్ జర్నలిజం, జపనీస్, పర్ఫామింగ్ ఆర్ట్- డ్యాన్స్/ డ్రామా/ థియేటర్, ఎలక్ట్రానిక్ సైన్స్, విమెన్ స్టడీస్, లా, నేపాలీ సబ్జెక్టుల్లో నెట్ పరీక్ష మధ్యాహ్నం సెషన్‌లో జరుగుతుంది. మొత్తం 85 సబ్జెక్టుల్లో యూజీసీ నెట్ పరీక్షలు జరుగుతాయి. తొలుత ఇచ్చిన ప్రకటన మేరకు జనవరి 3, 6, 7, 8, 9, 10, 15, 16 తేదీల్లో యూజీసీ నెట్ పరీక్షలు జరగాలి. అయితే సంక్రాంతి కారణంగా 15వ తేదీ పరీక్ష జనవరి 21, 27వ తేదీలకు మారాయి. నెట్ పరీక్ష మొత్తం 2 పేపర్లకు జరుగుతుంది. పేపర్ 1లో రీజనింగ్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రహెన్షన్, డైవెర్జెంట్ థింకింగ్, జనరల్ అవేర్‌నెస్‌పై ప్రశ్నలు ఉంటాయి. ఇక పేపర్ 2లో అభ్యర్థి ఎంచుకున్న సబ్జెక్ట్‌లో ప్రశ్నలు వస్తాయి. లాంగ్వేజెస్ మినహా మిగతా అన్ని క్వశ్చన్‌పేపర్లు ఇంగ్లిష్, హిందీ మీడియంలో మాత్రమే వస్తాయి. రిజర్వ్‌డ్ కేటగిరీ వారికి 35 శాతం, అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీకి 40 శాతం మార్కులు స్కోర్ చేయాల్సి ఉంటుంది.

## ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలి

మొదటి పేజీ తరువాయి

గజేంద్రసింగ్ షేకావత్ ను కలిశారు. మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని కోరారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉందని ఈ ఏడాది మే నెలలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నామని వివరించారు. 2027లోనూ ఇక్కడే గోదావరి పుష్కరాలు జరగనున్నాయని ఆ సమయంలో కోటి మందికి పైగా భక్తులు వచ్చే అవకాశముందన్నారు. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఇక రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉందని రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉందన్నారు. రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలతో కూడిన ఈ ప్రాంతానికి ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఉన్నాయని అందుల్ల స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన షెడ్యూల్ ఖరారు

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయి. బుధవారం, నేడు ఢిల్లీ పర్యటించనున్న సీఎం. పలు కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అనంతరం ఈరోజు రాత్రి 10.50 గంటలకు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరి, ఈ నెల 17న ఉదయం 6 గంటలకు సింగపూర్ లోని చాంగీ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. సింగపూర్ లో మూడు రోజుల పర్యటన అనంతరం ఈ నెల 20 తెల్లవారుజామున సింగపూర్ నుంచి బయలుదేరి, జూరిచ్ చేరుకోకున్నారు. అక్కడ రెండు రోజుల పాటు దావోస్ సదస్సులో తెలంగాణ తరుపున రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. జూరిచ్ పర్యటన తర్వాత 23వ తేదీన రాత్రి దుబాయ్ కి వెళ్లనున్నారు. దుబాయ్ లో ఒక రోజు పర్యటన అనంతరం ఈ నెల 24న ఉదయం 8.25 కు హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయానికి తిరిగి రానున్నారు.

## ప్రవేశ పరీక్షల షెడ్యూల్ ను ప్రకటించిన విద్యామండలి

మొదటి పేజీ తరువాయి

పరీక్షల షెడ్యూల్ ను ఉన్నత విద్యామండలి తమ అధికారక వెబ్సైట్ లో ఉంచింది. కాగా ఆయా పరీక్షల ముందు అడ్మిట్ కార్డ్స్ విడుదల చేస్తామని తెలియజేసింది.

తెలంగాణ సెట్స్ పరీక్షల తేదీలు :
ఏప్రిల్ 29, 30 న అగ్రికల్చర్, ఫార్మసీ
మే 2 నుంచి 5వరకు ఇంజనీరింగ్
మే 12న ఈసెట్
జూన్ 1న ఎడ్ సెట్
జూన్ 6న లాసెట్, పీజీ ఎల్.సెట్
జూన్ 8,9 న ఐసెట్
జూన్ 16 నుంచి 19 వరకు పీజీ ఈసెట్
జూన్ 11 నుంచి 14 వరకు పీ సెట్ పరీక్షలు.




## సమస్యల పరిష్కారానికి నడుం బిగించిన సర్కార్

మొదటి పేజీ తరువాయి

తెలుస్తున్నది. పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లుల చెల్లింపు ప్రక్రియ సైతం మొదలయ్యింది. అలాగే పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేందుకు ఈ సమావేశంలో డెసిషన్ తీసుకున్నారు. ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులను మొదలు పెట్టారు.



**నెల రోజుల్లో టార్గెట్ రీచ్**

ఫిబ్రవరి రెండు లేదా మూడో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నది. ఈ లోపు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకున్నది. ప్రధానంగా పంచాయతీల్లో ఉన్న శానిటేషన్ ప్రాబ్లమ్స్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కసరత్తు చేస్తున్నది. అందుకోసం ప్రతి మండలంలో గ్రామాల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని వీలైనంత త్వరగా సాల్వ్ చేస్తున్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథ కింద గ్రామాల్లో మంచి నీటి సరఫరా జరుగుతున్నది. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల్లో అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా గతంలో ఉపయోగించిన బోర్లను రిపేర్ చేసి రెడీగా ఉంచారు.

**92 వేల మంది కార్మికులకు ప్రయోజనం**

రాష్ట్రంలో సుమారు 92 వేల మంది పంచాయతీ కార్మికులున్నారు. వీరికి ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఇటీవలే జరిగిన రివ్యూలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించడంతో పాటు ఇక నుంచి రెగ్యూలర్‌గా ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్మికులకు ప్రతి నెలా వేతనాలు ఇవ్వడం వల్ల గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవనే చర్చ జరుగుతున్నది.

**ఉపాధి పనుల బిల్లులు క్లియర్**

రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.600 కోట్ల ఉపాధి పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నెల రోజుల్లో వీటిని క్లియర్ చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకున్నది. అయితే ఇందులో కొంత స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ చెల్లించకపోవడంతో కేంద్రం తన వాటాను విడుదల చేయలేదని తెలుసుకున్న సీఎం రేవంత్ స్టేట్ నిధులు వెంటనే జమ చేయాలని ఆదేశించినట్లు సమాచారం.

**దశల వారిగా సర్పంచ్ బిల్లులు**

బీఆర్ఎస్ హయంలో సర్పంచులు పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. కానీ వాటికి బిల్లులు మాత్రం చెల్లించలేదు. కొన్ని చోట్ల ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే పనులు చేశారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం అనుమతి ఉన్న పనులకు మాత్రమే బిల్లులు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నది. పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో ప్రతి నెలా 25 శాతం చెల్లిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నెలలో దాదాపు రూ.200 కోట్లను మాజీ సర్పంచులు చేసిన పనులకు చెల్లించినట్లు సమాచారం. వచ్చే నెల దాదాపు రూ.200 నుంచి రూ.250 కోట్ల బిల్లులను ఆర్థిక శాఖ కేటాయించే అవకాశం ఉంది.

## ఢిల్లీలో గాంధీ భవన్‌ను ప్రారంభించిన సోనియా గాంధీ

న్యూ ఢిల్లీ, జనవరి 15 (తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలోని 9ఏ కోట్లా రోడ్‌లో నిర్మించిన కాంగ్రెస్ కొత్త కార్యాలయం ఇందిరా గాంధీ భవన్ ను ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ, ఇతర పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు. జాతీయ గీతం ఆలపించిన అనంతరం సోనియా గాంధీ రిబ్బన్ కట్ చేసి ఆఫీసులో అడుగుపెట్టారు. దీంతో 46 ఏళ్ల తర్వాత పార్టీ అడ్రస్ మారింది. అంతకుముందు అక్బర్ రోడ్డు నంబర్ 24లో ఉన్న ఓ భవనంలో పార్టీ కార్యాకలాపాలు నిర్వహించారు. అయితే ప్రభుత్వ బంగ్లాలో పార్టీ ఆఫీసులు ఉంకూడదని సుప్రీంకోర్టు ఆదేశించడంతో పార్టీలు సొంత కార్యాలయాలు నిర్మించుకున్నాయి. కాగా, కొత్త కార్యాలయానికి 2009లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీలు శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణానికి రూ.252 కోట్లు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది. కొత్త ఆఫీసులో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్వాగతోపన్యాసం చేశారు. సోనియా గాంధీ పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో భవన నిర్మాణాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. భవన నిర్మాణాన్ని చేపట్టిన ఎల్అండ్‌టీ సంస్థ ప్రతినిధుల బృందానికి కృతజ్ఞతలు చెప్పారు.



## చైనా మాంజాపై సీపీ సీవీ ఆనంద్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, జనవరి 15 (తీన్మార్ న్యూస్): చైనా మాంజాపై సీపీ సీవీ ఆనంద్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజానికి చైనా మాంజా అక్కడి నుంచి దిగుమతి అవడం లేదని, స్థానికంగానే తయారు చేస్తున్నారని అన్నారు. అందువల్లనే పెద్ద మొత్తంలో మాంజా తక్కువ ధరకు లభ్యం అవుతోందని, ఈ కారణం వల్లే ఎక్కువమంది కొంటున్నారని వెల్లడించారు. ఈ మధ్య ఈ-కామర్స్ సైట్స్ లో బుక్ చేసుకుంటే ఇంటికే తెచ్చి ఇస్తున్నారని, త్వరలో ఈ-కామర్స్ గోడౌన్స్ రైడ్స్ చేస్తామని సీపీ పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే చైనా మాంజా వాడకాన్ని అరికట్టగలమని సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా చైనా వినియోగాన్ని మానేయాలని ప్రజలకు తాను రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ నీళ్ల పంచాయితీ

హైదరాబాద్, జనవరి 15 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయితీ మళ్లీ మొదలైంది. తెలంగాణలో సాగు విస్తీరం ఎక్కువ ఉంది కాబట్టి మరిన్ని నీళ్లు కావాలని రేవంత్ సర్కార్ డిమాండ్ చేస్తోంది. దీంతో రెండు రాష్ట్ర ప్రభుత్వాలతో కృష్ణా రివర్ బోర్డు ఇప్పటికే చర్చించింది. అయితే తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు భిన్న వాదనలు వినిపించడంతో ఈ పంచాయితీ సుప్రీంకోర్టుకు చేరింది. కృష్ణా జలాల వివాదంపై ధర్మాసనం గురువారం విచారణ చేపట్టనుంది.

**మంత్రి ఉత్తమ్ సమీక్ష**

ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కృష్ణానది జలవివాదంపై ఉన్నతాధికారులు, న్యాయవాదులతో చర్చించారు. కృష్ణానది జలవివాదంపై దిశ నిర్దేశం చేశారు. సుప్రీంకోర్టులో తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపిస్తామని సూచించారు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ ఒప్పుకున్న ప్రతిపాదనను తాము అంగీకరించడలేదని తెలిపారు. నీటి విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా తీవ్రంగా ప్రయత్నం చేయాలన్నారు. నీళ్లలో మెజార్టీ వాటా దక్కాలని ఉన్నతాధికారులు, న్యాయవాదులకు ఉత్తమ్ సూచించారు.

## పండగ పూట మాజీ మంత్రి కేటీఆర్ కు బిగ్ షాక్

మొదటి పేజీ తరువాయి

చేపట్టే విచారణకు కేటీఆర్ హాజరుకానున్నారు.

అడ్వొకేట్ సుందరం వాదనలు

అయితే సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట కేటీఆర్ తరపున అడ్వొకేట్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు అని ఆయన తెలిపారు. ఇందులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని వాదించారు. "ఇది ప్రభుత్వ ప్రాజెక్టు. ఈ కేసుకు అవినీతి నిరోధక చట్టం గుర్తించదు. డబ్బు తీసుకున్నవారిని, హెచ్ ఎం డి ఎ ను నిందితులుగా చేర్చలేదు" అని సుందరం పేర్కొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు**

తెలంగాణ ప్రభుత్వం తరపున ముకుల్ రొహత్గి వాదనలు వినిపించారు. కేసులో దర్యాప్తు జరగాలని విజ్ఞప్తి చేశారు. 24 గంటల్లో కేసు కొట్టేయాలని పిటిషన్ వేశారని గుర్తు చేశారు. గవర్నర్ దర్యాప్తునకు కూడా అనుమతి ఇచ్చారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

**ఏ1గా కేటీఆర్**

కాగా ఫార్ములా ఈ-రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ1గా చేర్చింది. దీంతో ఏసీబీ కేసును క్వాష్ చేయాలని మంత్రి కేటీఆర్ ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించడంతో అక్కడ ఎదురుదెబ్బ తగిలింది. కేసును క్వాష్ చేసేందుకు నిరాకరించింది. దీంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. హైకోర్టు తీర్పును సవాల్ చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో తాజాగా విచారణ జరిగింది.

## ఆ పార్టీ మాకు నేర్పించాల్సిన అవసరమేం లేదు

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్ర్య విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల పక్షాన నిలుస్తారా? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు.

**140 ఏండ్ల చరిత్ర ఉన్న పార్టీకి ఇప్పుడు సొంత భవనం**

140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు. ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో చూడాలని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికా రచన ఈ ఆఫీసు నుంచే జరగబోతోందని చెప్పారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

# అఖండ భారత్ అడుగులు..

ప్రపంచంలో కొత్త ట్రెండ్ మొదలయ్యింది. గత శతాబ్ధంలో పూర్వపు అవిభక్త రాజ్యాల పాలన కాదని ఎన్నో దేశాలు స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి. అయితే, ఇప్పుడు రష్యా, చైనా? చివరికి అమెరికా సామ్రాజ్యవాదం దిశగా అడుగులేస్తున్నాయి. రష్యా ఉక్రెయిన్‌ను సొంతం చేసుకోవాలని చూస్తున్నా? చైనా తైవాన్‌ను ఆక్రమించాల నుకున్నా? అటు, కొరియాల గొడవైనా? ఇటు, మిడిల్ ఈస్ట్ యుద్ధమైనా? స్పష్టంగా సామ్రాజ్యాలను విస్తరించుకోవాలనే ఉద్దేశం గట్టిగానే ఉంది. చివరికి అమెరికా సైతం? కెనడా, మెక్సికో, పనామా, గ్రీన్ ల్యాండ్‌లను కలుపుకోడానికి ఆసక్తిగా ఉంది. ఇటీవల, దీనిపై అమెరికాకు కాబోయే ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక, ఇప్పుడు భారత్ కూడా ఇదే దిశగా అడుగులేస్తుందా అనే సందేహం కలుగుతుంద భారత వాతావరణ శాఖ 150 ఏళ్లను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'అవిభక్త భారతదేశం' సెమినార్‌లో పాల్గొనాలని పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో పాటు ఇతర పొరుగు దేశాలను భారతదేశం ఆహ్వానించింది. విభేదాలను పక్కనపెట్టి, భారత ఉపఖండం ఉమ్మడి చరిత్రను ఐక్యంగా జరుపుకోవడానికి ప్రభుత్వం చేపట్టిన తొలి ప్రయత్నం ఇది. ఇందులో భాగంగా? పొరుగున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, మాల్దీవులు, శ్రీలంక, నేపాల్‌లకు ఆహ్వానాలు పంపారు. ఉపఖండంతో పాటు, మధ్యప్రాచ్యం, మధ్య–నైరుతి ఆసియా దేశాలకు కూడా ఆహ్వానాలు పంపించారు. అయితే, పాకిస్తాన్ ఇప్పటికే తాము పాల్గొంటామని ధృవీకరించింది. ఇక, బంగ్లాదేశ్ నుండి ధృవీకరణ కోసం భారత్ వేచి ఉంది. బంగ్లాదేశ్ ఓకే అంటే మాత్రం? ఈ సమావేశం ఒక చారిత్రాత్మక క్షణంగా మిగిలిపోతుంది. భారత వాతావరణ సంస్థ స్థాపన సమయంలో అవిభక్త భారతదేశంలో భాగమైన అన్ని దేశాల అధికారులు ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరుతున్నట్లు ఆహ్వానంలో పేర్కొన్నారు. ఇక, ఈ ప్రత్యేక సందర్భాన్ని గుర్తుచేసుకోడానికి భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.150 రూపాయల స్మారక నాణెం కూడా విడుదల చేయాలని నిర్ణయించారు.ఒకసారి, భారత వాతావరణ శాఖ చరిత్ర చూస్తే? ఈ శాఖ, జనవరి 15, 1875న స్థాపించబడింది. అయితే, దీని కంటే చాలా కాలం ముందుగానే వాతావరణ అబ్జర్వేటరీలు ఏర్పాటయ్యాయి. మొదటి వాతావరణ అబ్జర్వేటరీలను బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపించగా? కలకత్తా అబ్జర్వేటరీ 1785లో, మద్రాస్ అబ్జర్వేటరీ 1796లో, బాంబే అబ్జర్వేటరీ 1826లో ప్రారంభమైంది. ఇక, 19వ శతాబ్దం ప్రారంభంలో అనేక అబ్జర్వేటరీలను స్థాపించారు. ఇప్పుడు, ఇవి భారత ఉపఖండం అంతటా విస్తరించాయి. 1864లో వచ్చిన తుఫాను కలకత్తాను నాశనం చేసిన తర్వాత? 1866, 1871లో రెండు ఘోరమైన రుతుపవనాల వైఫల్యాల వల్ల బెంగాల్ అంతటా కరువు ఏర్పడింది. దాని తర్వాత 1875లో భారత వాతావరణ శాఖ ఉనికిలోకి వచ్చింది(బ్రిటిష్ పాలనలో అడ్మినిస్ట్రేటీవ్ రికార్డుల నిర్వహణ, డేటా విశ్లేషణ అవసరమని నిర్ణయించిన తర్వాత భారత వాతావరణ శాఖ ఏర్పాటయ్యింది. కాబట్టి, వాతావరణ పరిశీలనల సేకరణ, విశ్లేషణ ఒకే భవనంలో ప్రారంభమయ్యాయి. భారత వాతావరణ శాఖ అనే సంస్థగా దీన్ని పేర్కొన్నారు. ఇక, 1875లో ప్రారంభమైనప్పటి నుండి, ఐఎండి ప్రధాన కార్యాలయం కలకత్తాలోనే ఉంది. 1905లో దీనిని సిమ్లాకు, తర్వాత 1928లో పూణేకు? చివరికి 1944లో న్యూఢిల్లీకి తరలించారు. అప్పటి నుండి అది అక్కడే ఉంది. అయితే, సంవత్సరాలుగా ఐఎండి ఒక సాధారణ స్థాయి నుండి ఆసియాకు ప్రముఖ వాతావరణ సూచన సంస్థగా మారింది. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, ఐఎండి వాతావరణ శాస్త్రాలు, కమ్యూనికేషన్, శాస్త్రీయ ఆవిష్కరణలలో గణనీయమైన పురోగతిని సాధించింది. భారత అంతరిక్ష సంస్థ ఇస్రో స్థాపించబడినప్పుడు, దానితో సహకరించిన మొదటి వాటిలో వాతావరణ శాఖ ఒకటి. 24 గంటల వాతావరణ పర్యవేక్షణ మరియు తుఫాను హెచ్చరికల కోసం తన సొంత భూస్థిర ఉపగ్రహం ప్రయోగించిన మొదటి అభివృద్ధి చెందుతున్న దేశంగా భారతదేశం నిలిచింది. కాబట్టే భారత వాతావరణ శాఖ 150వ వార్షికోత్సవాన్ని అఖండ భారత్ ఆశకు వేదిక చేసినట్లు కనిపిస్తోంది. ఇటీవల? ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో కూడా అఖండ భారత్ అంశం చర్చకు దారి తీసింది. కొత్త పార్లమెంట్ భవనంలోని ఓ గోడపై ఉన్న మ్యాప్ శతాబ్దాలకు ముందు ఉన్న భారతదేశాన్ని సూచించే విధంగా రూపొందించారు. అందులో ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న తక్షశిల,మరికొన్ని రాజ్యాలు కూడా ఉన్నాయి. ఈ మ్యాప్‌ని ట్విట్టర్‌లో షేర్ చేసిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి.. 'సంకల్పం సుస్పష్టం.. అఖండ భారత్' అంటూ ట్వీట్ చేశారు. ప్రాచీన యుగాలలో భారతీయ ప్రభావాన్ని చిత్రించాలనే ఉద్దేశంతో? వాయువ్య ప్రాంతంలోని ప్రస్తుత అఫ్గనిస్థాన్ నుంచి ఆగ్నేయ ఆసియా వరకు విస్తరించిని అఖండ భారత్ చిత్రాన్ని చెక్కారు.

# పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 15 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేది నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికలో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, వ్యవసాయ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, గృహ నిర్మాణం, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీ నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ విధివిధానాలకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, డిఆర్డీఏ, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 16 నుండి 20వ తేది వరకు క్షేత్రస్థాయి విచారణ, 21–24 వరకు గ్రామసభలు నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేసినట్లు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న క్షేత్రస్థాయి సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. 21వ తేది నుంచి 24వ తేది వరకు నిర్వహించే గ్రామ సభలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్ లో నమోదు చేయాలని అలాగే కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని పేర్కొన్నారు. సర్వే, గ్రామ సభలు నిర్వహణపై ఒక రోజు ముందుగానే టామ్ టామ్ చేపించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు అందించడానికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వ్యవసాయానికి అనువుగా లేని ఇళ్లు లేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్, లే అవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములను తొలగించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, సర్వేయర్లతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను ధృవీకరించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించడంతో పాటు చదివి వినిపించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023–24 సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి వచ్చిన జాభితా ఆధారంగా లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ, ఉపాధి హామీ పథక సిబ్బంది ఉంటారని తెలిపారు. అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రదర్శించడం, చదివి వినిపించాలని ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు జారీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్‌కార్డులు లేని కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు నోడల్ అధికారులుగా ఉంటారని తెలిపారు. జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, అర్బన్‌లో 2 లక్షలతో పాటు 3.5 ఎకరాలు వెట్, 7 ఎకరాలు డ్రై ల్యాండ్ ప్రామాణికంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రేషన్ కార్డు ఆధారంగా నిర్మాణానికి స్థలం ఉన్న, ఇండ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసి పల్ కమిషనర్ లాగిన్లలో ఎటువంటి లోపాలు లేకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఏమైనా పొరపాట్లు ఉంటే గృహ నిర్మాణ శాఖ పీడీ కు పంపించాలని వివరించారు.గ్రామ సభలు నిర్వ హించాలని గ్రామ సభలు నిర్వహణకు టీములు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

**– జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు**

**– 16 నుండి 20 వరకు గ్రామ సభలకు ప్రజలు సహకరించాలి**

**– జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**– జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**



ములుగు జిల్లా, జనవరి 15 (తీన్మార్ న్యూస్): అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023–24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, జనవరి 16 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్ని ప్రమాదం..



హైదరాబాద్ : రైతుల పండుగ కనుమ వేళ ఖమ్మం పత్తి మార్కెట్?లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. 2025, జనవరి 15వ తేదీ రాత్రి సమయంలో మార్కెట్ యార్డ్ షెడ్?లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు క్షణాల్లో వ్యాపించడంతో షెడ్‌లో నిల్వచేసిన పత్తి బస్తాలు తగలబడ్డాయి. మంటలు ఉవ్వెత్తున ఎగసిపడటంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో దాదాపు మార్కెట్ గోడౌన్‌లో నిల్వ ఉంచిన 400 పత్తి బస్తాలు మంటల్లో దగ్ధం అయినట్లు సమాచారం. ఖరీదు చేసిన పత్తి మంటల్లో కాలి పోవడంతో పత్తి వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారాం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి.. అగ్ని ప్రమాదానికి గల కారణం ఏంటన్న దానిపై ఆరా తీస్తున్నారు. అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనేది తెలియాల్సి ఉంది. అగ్ని ప్రమాదం జరగడంతో మార్కెట్‌కు వచ్చిన రైతులు భయాందోళనకు గురి అయ్యారు.

# ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

## – జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, జనవరి 15 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కే. వీర బ్రహ్మాచారిలి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని సూచించారు, అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు, ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డి ఎ వో విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, డి హెచ్ ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కారు బోల్తా ఒకరికి.. గాయాలు




సారంగాపూర్ : మండలంలోని నిర్మల్ – అదిలాబాద్ పాత 7 నెంబర్ రహదారి పై బుధవారం ద్యంగాపూర్ గ్రామం వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడి ఒకరికి గాయాలు అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరడిగొండ మండలం వడూర్ గ్రామనికి చెందిన మల్లెపూల నర్సయ్య టీ.ఎస్ 01 ఈ.ఏం/ 1648 నెంబర్ గల కారులో నిర్మల్ వైపు వస్తుండగా డాంగ్యపూర్ శివారులో కోతుల గుంపు అడ్డు రావడంతో సడన్ గా కారు ను కుడి వైపు వేగంగా తిప్పగా, కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు "డీ" కొని బోల్తా పడింది అందులో ఉన్న నర్సయ్య మనమడు గౌతమ్(13) కు ఎడమ భుజం పైన గాయాలు అయ్యాయి వెంటనే నిర్మల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక సమావేశం



మహబూబాబాద్ జిల్లా, జనవరి 15 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గిరిజన, అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారిలతో కలిసి సంబంధిత ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలనీ, వసతి గృహాల నిర్వహణ త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, తదితర సౌకర్యాలను కల్పించాలని, విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక అధికారులు నిత్యం హాస్టల్ లను తనిఖీ చేయాలని సూచించారు,ఆహారం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు అందిస్తున్న ఆహారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతినిత్యం విద్యార్థి నీ విద్యార్థులను గమనిస్తూ ఉండాలని వారి యొక్క మానసిక ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు, షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం, తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవసరం ఉన్న చోట అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, నిర్మాణం, మరమ్మత్తులు చేయాలని కోరారు, ఆర్ఓ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. క్లాస, స్టడీ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, పరిసర ప్రాంతాలు ఎప్పటికీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసిఓ పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నారం దర్గా ఉర్సు ఉత్సవాలకు గిలాఫ్ పంపించిన ఛల్లా



హన్మకొండ, జనవరి 15 (తీన్మార్ న్యూస్):లి ఈ నెల 16 ,17 తేదీలలో అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు ఈరోజు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వారి స్వగృహం నుండి యాఖుబ్ షరీఫ్ దర్గా కు సమర్పించుటకు గిలాఫ్ చాదర్ జిల్లా మైనారిటీ నాయకుల ద్వారా పంపించడం జరిగింది. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు వారు మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక ఆ దేవుడి ఆశీస్సులతో అందరు సోదరబావంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు నయీమోద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపిపి జాకిర్ అలి,జిల్లా మైనారిటీ నాయకులు జలాలొద్దిన్, ఇస్మాయిల్, సంగెం మాజీ కో అప్షన్ మన్సూర్ అలి ,స్కకీల్,సలీమ్, ఆరీఫ్, అజ్మత్, ఆబిద్, ఇక్బాల్, మహమ్మద్ ఖైరత్ ,అఫ్రోజ్ ,అమీనా బీ, కరీమా బీ ఆత్మకూరు దామెర అధ్యక్షులు సంజీవరెడ్డి, గండు రాము,పెద్దాపురం సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, కొగిలివాయి ఎంపిటిసి కిరణ్, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**- డివైఎఫ్ఐ కో కన్వీనర్ జి.మహేష్**



దేవరకద్ర ప్రతినిధి,జనవరి15(తీన్మార్ న్యూస్): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని డివైఎఫ్ఐ కో కన్వీనర్ జి.మహేష్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ రన్నింగ్ కుర్చీలాట కప్పగంతులు చెంచాట, స్కిప్పింగ్ సంక్రాంతి క్రీడోత్సవాలను నిర్వహించారు.అనంతరం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు.ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్ల శ్రీనివాస్, గొల్ల వసంత,పి టి బాలకృష్ణారెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,సాయిబాబా, మాజీ సర్పంచ్ వాకిటి సత్యం, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నరసింహులు,జూరాల రాములు, డివైఎఫ్ఐ నాయకులు వాకిటి లక్ష్మయ్య, మణి వర్ధన్,వెంకట రాములు, చిరంజీవి, మాసన్న, చేన్నయ్య, బి.విష్ణు, పురుషోత్తం, పెద్ద మన్యం, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు

**- కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది**

**- పదవులంటే బాధ్యతలు- వాటితో మంచి చేయండి**

**- బీజేపీ నాయకులు బాబు గౌడ్**



దేవరకద్ర ప్రతినిధి,జనవరి15(తీన్మార్ న్యూస్)
వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీన్మాలయాపల్లి గ్రామానికి చెందిన బాబు గౌడ్ కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్త కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి,మండలం మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ నాయకులు మండల నాయకులు సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని అన్నారు.
సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని, మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాల్లో లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు స్థావరాలు పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలు..

**- కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు**

**- పోలీస్ శాఖ**



అశ్వారావుపేట : కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బీ.రోహిత్ రాజు హెచ్చరించారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దులో అశ్వారావుపేట సర్కిల్ పోలీసు బృందాలు రెండు డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కోడి పందేలను నియంత్రించేందుకు మండల, గ్రామస్థాయిలో టీమ్ లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల పరిధిలో కోడిపందేలు,జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు వ్యవసాయ క్షేత్రాలు,మైదానం భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదుచేయాలని ఆదేశించామని అన్నారు. డోన్ కెమెరాల ద్వారాకోడి పందాలు, బెట్టింగ్, పేకాట శిబిరాలు పై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు.గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కోడిపందాల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు.

# అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు చేరేలా చూడాలి

**- 16 నుండి 20 వరకు గ్రామ సభలకు మండల ప్రజలు సహకరించాలి**

**- జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవరాజ్**



తాడ్వాయి : అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా చూడాలని ములుగు జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ), మండల ప్రత్యేక అధికారి ఒంటేరు దేవరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, వ్యవసాయ శాఖ అధికారి నల్లెల శ్రీధర్ ఎం పి ఓ శ్రీధర్ రావు, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అమలులో పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు ప్రజలు సహకరించాలని కోరారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని తెలిపారు. రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.
భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. మండలంలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి, ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, జనవరి 16 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.
అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీ ఓ శ్రీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సాంబయ్య, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు బెజ్జూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్లు సిద్ధి రెడ్డి, లింగ చారి, మల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షులు పులి రవి గౌడ్, నాయకులు కోటే నరసింహులు, చర్ప రవీందర్, రాజేందర్, ముజఫర్, సునావత్ శ్రీను, బండారి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.45వేల కోట్లతో నాలుగు పథకాలు

**- ప్రతి గ్రామంలో లబ్ధిదారుల వివరాలతో ప్లెక్సీలు**

**- 20 రోజులు ఉపాధిహామీ పనిచేస్తే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

**- 26 నుంచి అమలు చేసే పథకాలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**




ఖమ్మం: రూ.45వేల కోట్లతో నాలుగు పథకాలను ఈ నెలలో ప్రవేశపెడుతున్నట్టు ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ తదితర నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవం రోజు నుంచి అమలు చేయబోతున్నట్టు చెప్పారు. వీటన్నింటినీ పారదర్శకంగా అమలు చేస్తామని, లబ్ధిదారుల వివరాలతో ప్రతీ గ్రామంలో ప్లెక్సీలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఇన్ చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో ఈ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ%ౌ% ఇందిరమ్మ ఇండ్లకు రూ.22,500 కోట్లు, రైతు భరోసాకు రూ. 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం చర్యలు చేపట్టామన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకూ ఏడాదికి రూ. 12 వేల పంట పెట్టుబడి సహాయం అందిస్తామన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉండి, 20 రోజులు పని చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. అర్హులకే పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు.
నూతన రేషన్ కార్డుల జారీలో అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి సూచించారు. ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్న బియ్యం ఇస్తామని అన్నారు.

# పండుగపూట సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ శిఖాగోయల్**

**సంక్రాంతి గిఫ్టులు అంటూ సైబర్ నేరగాళ్లు మోసం చేస్తారని హెచ్చరిక**

**ఫేక్ షాపింగ్ ఆఫర్లు, పండుగ డిస్కౌంట్ పేరుతో మోసం చేస్తారన్న శిఖాగోయల్**

**అవసరమైతే 1930కి కాల్ చేయాలని సూచన**




సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ శిఖాగోయల్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు, గిఫ్టులు అంటూ సైబర్ నేరగాళ్లు మోసం చేసే ప్రయత్నం చేస్తారని, కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫేక్ షాపింగ్ ఆఫర్లు, పండుగ డిస్కౌంట్, నకిలీ వెబ్ సైట్ల ద్వారా భారీ తగ్గింపు అని చూపించి మోసం చేస్తారని తెలిపారు.
సైబర్ నేరగాళ్లు గిఫ్ట్ కార్డు మోసాలు, ఫేక్ ఈ-వ్యాలెట్లు, చెల్లింపుల కోసం నకిలీ యాప్‌లు, క్యూఆర్ కోడ్‌లను ఉపయోగిస్తారని సూచించారు. గత కొద్దికాలంగా సోషల్ మీడియా, వాట్సాప్ మోసాలు పెరుగుతున్నాయన్నారు. ప్రయాణ టిక్కెట్లను, గిఫ్టులు, షాపింగ్ వంటి పండుగ ఆఫర్లను చూసి గుడ్డిగా మోసపోవద్దని, వాటిని అధికారిక ప్లాట్‌ఫాంల ద్వారానే కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా మోసపోతే 1930కి ఫోన్ చేయాలని లేదా 'సైబర్ క్రైమ్ డాట్ గవ్' కు రిపోర్ట్ చేయాలన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ముగ్గుల పోటీలు

ఆదిలాబాద్ టౌన్ : సంక్రాంతి పండగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పొట్టి కార్యక్రమం పోటాపోటీగా కొనసాగింది. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీమంత్రి జోగు రామన్న కార్యకర్తలతో పేపర్ పతంగి ఎగురవేస్తూ కార్యకర్త ఉత్సాహంగా పాల్గొన్నారు.. అనంతరం ముగ్గుల పోటీలో కొనసాగించారు. పోటీలో పాల్గొన్న వారికి మొదటి ప్రైజ్ 11వేలు, రెండవ ప్రైస్ ఆరు వేలు, మూడవ ప్రైజ్ మూడు వేలతో పాటు మరో 7గురికి, 7వేల రూ,ప్రోత్సాహక బహుమతి తో పోటీలలో పాల్గొన్న మరో 200 మంది మహిళలకు కన్సోలేషన్ ప్రైజ్ లను అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు అభినందనలతో పాటు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జోగురామన్న మాట్లాడుతూ.. జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక క్రీడా కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువకులను ప్రోత్సహిస్తూ క్రికెట్ కబడ్డీ పోటీలను సైతం చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే సంక్రాంతి పర్వదినాన మహిళలకు సైతం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల ద్వారా ప్రతి ఒక్కరు స్నేహభావాన్ని పెంపొందించుకోవడం ముఖ్య ఉద్దేశమన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి ప్రతి పథకాన్ని మహిళల పేర్ల మీద ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధ్యపకు రాలు అనిత, విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, సేవ్వా జగదీష్, గంద్రత్ రమేష్, దమ్మ పాల్, కొండ గణేష్, వెనుగంటి ప్రకాష్,అశోక్ స్వామి, బట్టు సతీష్, చెందాల ఈశ్వరి, స్వరూప రాణి, బొడగం మమత, పర్వీన్, కరుణ, నవతే శ్రీనివాస్, ఉగ్గే విట్టల్ పాల్గొన్నారు.


# సూపర్ గేమ్ ఛేంజర్‌గా రీజినల్ రింగ్ రోడ్

**ఐదు ప్యాకేజీల్లో ఉత్తర భాగం పనులు**

**తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మాణం**

**ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనా రూ. 7,104.06 కోట్లు**

**మారనున్న గ్రామాల రూపు రేఖలు**




హైదరాబాద్ : తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్ నిలవనుంది. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా సగం తెలంగాణను చుట్టేసేలా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఉత్తర భాగం పనులను ఐదు ప్యాకేజీల్లో చేపట్టాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు టెండర్లను సైతం ఆహ్వానించింది. గ్రీన్‌ఫీల్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా వ్యవహరించే ఈ ప్రాజెక్టును తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మించనుంది. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నారు. ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనాను రూ. 7,104.06 కోట్లుగా కేంద్రం నిర్ణయించింది. ఉత్తరభాగంలో నిర్మించే రీజినల్ రింగు రోడ్డుకు 11 జాతీయ, రాష్ట్ర రహదారులు కనెక్ట్ కానున్నాయి. మహానగరం హైదరాబాద్‌తో పాటు నగర శివారులోకి కూడా రాకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. వివిధ జిల్లా కేంద్రాలకు కూడా తక్కువ సమయంలోనే నేరుగా చేరుకోవచ్చు. అంతర్రాష్ట్ర వాహనాలకు దూరాభారం చాలా వరకు తగ్గనుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంత పరిధిలో వీటి తాకిడి తగ్గే అవకాశాలున్నాయి. కనెక్టివిటీ పెరగడంతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు భావిస్తున్నారు. రీజినల్ రింగు రోడ్డుకు అనుసంధానమయ్యే జిల్లాల్లోనూ వ్యాపారరంగం మరింత వృద్ధి చెందనుందని చెబుతున్నారు.

మారనున్న గ్రామాల రూపు రేఖలు : ఇంటర్‌ఛేంజ్‌ల వద్ద వివిధ ఆకృతుల్లో రోడ్లను నిర్మించనుండడంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా నిర్మించనున్నారు. భారత్‌మాల పరియోజన కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్‌ఏఐ ఈ రహదారిని నిర్మించనుంది. తెలంగాణ రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన ఎన్‌హెచ్ డివిజన్ సూచనలు, సలహాలు కూడా తీసుకుని ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రధానంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు నేషనల్ హైవేలు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. టోల్‌ప్లాజాలు, రెస్ట్‌రూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు. ప్రస్తుతం 4 లైన్ హైవేగా నిర్మిస్తున్నా.. భవిష్యత్తులో ఆరు, ఎనిమిది వరుసలుగా పెంచుకునే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. హైదరాబాద్ మహానగరంలో ఫోర్త్ సిటీ ఇప్పుడు హాట్ టాపిక్. రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని తీర్చిదిద్దనుంది. రాష్ట్రంలోని తొలి నెట్ జీరో సిటీ ఇదే కానుండడం గమనార్హం. నాలుగో నగరానికి హైదరాబాద్ నుంచి సులభంగా చేరుకునేందుకు ఎయిర్‌పోర్ట్ నుంచి ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ నుంచి ఫోర్త్ సిటీ ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నారు. ప్రతిపాదిత ప్రాంతాలైన బేగరికంచె, మీర్‌ఖాన్‌పేట్, ముచ్చెర్ల వరకు 330 అడుగుల వెడల్పుతో దారులు వేయనున్నారు. రావిర్యాల ఓఆర్ఆర్ నుంచి మీర్‌ఖాన్ పేట, ముచ్చర్ల, ఆమన్‌నగర్ మండలం ఆకుతోటపల్లె వద్ద ఆర్ఆర్ఆర్ కలుపుతో 40 కిలోమీటర్లు ఇందులో ఉంది. అలాగే రాజేంద్రనగర్ నుంచి ఫోర్త్ సిటీ వరకు మెట్రో మార్గాన్ని పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ క్రమంలో ఆ మూడు గ్రామాలు బంగారమయం కానున్నాయి. అక్కడి భూములు, ఇళ్ల ధరలు భారీగా పెరగనున్నాయి.

4000 ఎకరాల్లో నెట్ జీరో సిటీ నిర్మాణం : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట, బేగరికంచె గ్రామాల్లోని 4000 ఎకరాల్లో నెట్ జీరో సిటీ నిర్మాణం జరగనుంది. వచ్చే 50 సంవత్సరాల వరకు మారనున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో దశల వారీగా ఈ సిటీ అందుబాటులోకి రానుంది. ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వాటి కోసం 9 వేల ఎకరాలు కేటాయించనున్నారు. లైఫ్ సైన్సెస్ జోన్‌లో ప్రాణాధార మందుల ఉత్పత్తి, పరిశోధన చేసే కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. బేగరికంచె ప్రాంతంలో విశ్వ విద్యాలయ జోన్, వాణిజ్య నివాసాలు నిర్మాణం కోసం ఇప్పటికే భూముల ఎంపిక జరిగినట్లు సమాచారం. వినోద జోన్లు, నివాస ప్రాంతాలు, పరిశ్రమలు వంటి వాటి కోసం విద్యుత్తు సరఫరాపై ప్రణాళికలు వేస్తున్నారు.

13,972 ఎకరాల్లో నగరం నిర్మాణం : రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, ముచ్చర్ల, బేగరికంచె ప్రాంతాల్లో నాలుగో సిటీ నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. మొత్తం 13,972 ఎకరాల్లో ఈ నగరం నిర్మాణం కానుంది. ఇందులో వివిధ విభాగాలు, ఉప కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు భూములు కేటాయించనున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నెట్ జీరో సిటీలో 33 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. వాణిజ్య పంటలు, చెట్లు, రహదారుల వెంట మొక్కల పెంపకం వంటివి ఉండనున్నాయి. పచ్చదనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా హైదరాబాద్ నగరంతో పోలిస్తే నాలుగో నగరంలో ఉష్ణోగ్రతలను 2–3 డిగ్రీలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇళ్లు, పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ రూపకల్పన జరుగుతోంది. వ్యర్థ జలాలను శుద్ధీకరించి పునర్వినియోగించేందుకు వీలుగా టెక్నాలజీని ఉపయోగించనున్నారు.

## విజయవాడ - హైదరాబాద్ రహదారిలో భారీ ట్రాఫిక్ జామ్



విజయవాడ – హైదరాబాద్ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంక్రాంతి పండుగకు దాదాపు ముప్పావు వంతు నగర ప్రజలు పల్లెలకు వెళ్లారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా పండగ జరుపుకొని తిరిగి నగరబాట పట్టారు. సెలవులు ముగిసి ఆఫీసులు, స్కూళ్ళు తెరవనుండటంతో అంతా మళ్ళీ నగరానికి చేరుకుంటున్నారు. దీంతో విజయవాడ–హైదరాబాద్ రహదారిలో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పంతంగి టోల్‌ప్లాజా దగ్గర భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దాదాపు కిలోమీటర్ మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. టోల్ ప్లాజా నిర్వాహకులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, వాహనాల రద్దీ తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

## మోటారు సైకిళ్లకు ముందు ఇనుప తీగలను బిగించుకోండి..



కామారెడ్డి : పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతున్న మోటారు సైకిళ్లకు పతంగులు గాలిపటం ఎగరవేయడానికి వాడుతున్న దారం తగలకుండా ఉండేందుకు వీలుగా, మోటారు సైకిళ్లకు ముందు ఇనుప తీగలను ముందట బిగించుకోవాలని పట్టణ పోలీసులు తెలుపుతున్నారు. అందులో భాగంగా బుధవారం నిజం సార్ చౌరస్తాలో కొన్ని వాహనాలకు పోలీసులు స్వయంగా మోటార్ సైకిల్ హ్యాండిల్ లకు బిగించి వాటి అవసరం పై అవగాహన కలిగించారు. తీగలను ముందు బాగానే బిగించుకోవడం వలన గాలిపటం ఎగరవేయడానికి ఉపయోగించే మాంజా గాని, మరేదైన దారము గాని నడిపే వ్యక్తులకు తగలకుండా ఉంటుంది. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు మీ మీ మోటార్ సైకిల్ లను నడుపునప్పుడు హెల్మెట్ పెట్టుకొని జాగ్రత్తగా నడపాలని వీలైతే దారం లాంటివి తగలకుండా ఉండేందుకు ఈ విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వాహనదారులకు సూచిస్తున్నామన్నారు. అంతేగాక పతంగులు ఎగరవేసేవారు ఎట్టి పరిస్థితుల్లో కూడా దారాలను వదిలేయకూడదని, అంతేగాక చైనా మాంజా లాంటి వాటిని వాడకుండా ఉండాలని, ఒకవేళ చైనా మంజా వాడినచో చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడతాయని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# వేడెక్కిన ఉత్తర తెలంగాణ రాజకీయాలు

అదిలాబాద్: ఉత్తర తెలంగాణలో త్వరలో పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. అభ్యర్థుల ఖరారుపై కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది. ఉత్తర తెలంగాణలో విజయంపై బీజేపీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయ హీటెక్కుతుంది. బీజేపీ అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంది. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలా? వద్దా అని మల్లగుల్లాలు పడుతుంది. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పదవీకాలం మార్చితో ముగుస్తుంది. అయితే మార్చిలోగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ బీఆర్ఎస్ కు సవాల్ విసిరింది. బీజేపీ అభ్యర్థుల ప్రకటనతో కమలనాథులతో పాటు కాంగ్రెస్ బీఆర్ఎస్ లో కదలిక మొదలై ఎన్నికల రాజకీయంపై ఆసక్తికరమైన చర్చ సాగుతుంది. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ ల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. గత కొంతకాలంగా సుదీర్ఘ కసరత్తు చేస్తూ వచ్చిన బీజేపీ నాయకత్వం ఎట్టకేలకు అభ్యర్థిత్వాలను ప్రకటించింది. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంగారెడ్డి జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నేత అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యాసంస్థ అధినేత మల్క కొమురయ్య అభ్యర్థిత్వం ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. పండుగ ముందే అభ్యర్థులను ఖరారు చేసి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపే ప్రయత్నం చేసింది. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో రెండు స్థానాలకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది. ఇక్కడ అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల్లో బీజేపీకి గట్టి పట్టు ఉండటం.. పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటం తమకు కలిసివస్తుందని బీజేపీ భావిస్తున్నది. ఈ క్రమంలోనూ వ్యూహాత్మకంగా అభ్యర్థులను ఎంపిక చేసింది. రెడ్డి సామాజికవర్గం నుంచి ఒకరికి... బీసీ సామాజికవర్గం నుంచి మరొకరికి అవకాశం కల్పించడం ద్వారా సమతూకం పాటించేలా బీజేపీ నిర్ణయం తీసుకున్నదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2019 నుంచి రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ పట్టును పెంచుకుంటూ వస్తుంది. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ లోక్ సభ నియోజకవర్గాల్లో ప్రస్తుతం బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తుంది. బీజేపీ ఎమ్మెల్యే స్థానాలు కూడా అధికంగా ఈ ప్రాంతంలో ఉండటం తమకు అనుకూలమని బీజేపీ అంచనా వేస్తూ అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి వ్యవహరించి ప్రకటన చేసిందని తెలుస్తోంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి మెదక్ జిల్లా సీనియర్ నేత సి. అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మెదక్ జిల్లా రామచంద్రపురం ప్రాంతానికి చెందిన అంజిరెడ్డి వ్యాపారవేత్త, ఉమ్మడి మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షునిగా పని చేశారు. అంజిరెడ్డి సతీమణి శ్రీమతి గోదావరి ప్రస్తుతం బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. అంజిరెడ్డి గత దశాబ్దాలుగా ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. పేదలకు విద్యావకాశాలను పెంపొందించడంతో పాటు గ్రామాల్లో తాగునీటిని అందించడానికి తన ట్రస్ట్ ద్వారా అంజిరెడ్డి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సుపరిచితులైన అంజిరెడ్డి అభ్యర్థిత్వం ఖరారు తమకు కలిసి వస్తుందనే ఆలోచనతోనే బీజేపీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా నేత రఘునాథరావు, కరీంనగర్ జిల్లా సీనియర్ నేత పొల్సాని సుగుణాకర్ రావు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసే విషయంలో పార్టీ నాయకత్వం అన్ని కోణాల్లో ఆలోచన చేసి నిర్ణయం తీసుకున్నదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిత్వం ఖరారులో బీజేపీ నాయకత్వం అనూహ్య నిర్ణయం తీసుకున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెద్దపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, వ్యాపారవేత్త మల్క కొమురయ్యను ఎంపిక చేయడం వెనుక బీసీ సామాజిక వర్గమే కారణమని చెబుతున్నారు. మల్క కొమరయ్య స్వస్థలం పెద్దపల్లి, విద్యారంగ అభివృద్ధి కోసం తనవంతు కృషిగా పాఠశాలలను స్థాపించారు. నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో గణనీయమైన కృషి చేశారని పార్టీ భావిస్తోంది. పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్ లో విద్యాసంస్థలను స్థాపించారు. ప్రస్తుతం పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ హైదరాబాద్ చైర్మన్ గా ఉన్నారు. అకడమిక్ అడ్మినిస్ట్రేటర్, అధ్యాపకుడిగా గుర్తింపు ఉన్నది. తనకున్న అపారమైన అనుభవంతో తెలంగాణలో విద్యా నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉన్నారు. గత ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి టికెట్టు ఆశించగా ఈటెల రాజేందర్ కు కేటా మయించడంతో ఆయన విజయం కోసం తనవంతుగా కృషి చేశారు. పార్టీ పెద్దల వద్ద కూడా పరిచయాలు ఉండటం.. విద్యావేత్తగా ముద్రపడి ఉన్న నేపథ్యంలో బలమైన బీసీ సామాజికవర్గానికి చెందిన వారు కూడా. అధిష్టానవర్గం కొమురయ్య అభ్యర్థిత్వానికి సానుకూలంగా స్పందించిందని తెలుస్తోంది. బీజేపీ అభ్యర్థులను ఎంపిక చేయడంతో టిక్కెట్ ఆశించి భంగపడ్డ కమలనాధులు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. టికెట్ తమకే వస్తుందని కరీంనగర్ చెందిన బీజేపీ సీనియర్ నేత పోల్సాని సుగుణాకర్ రావు, మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రఘునాథ్ ప్రచారం కూడా సాగించారు. తీరా టైమ్ కు టికెట్ రాకపోవడంతో సుకుణాకర్ రావు పార్టీ పెద్దల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 45 ఏళ్లుగా బీజేపీ పార్టీలో కొనసాగుతున్న తనకు బహుమానం ఇదేనా అని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. బిజేపి లో ఉండడంతో ప్రాణహాని ఉన్నప్పటికీ భయపడకుండా వెనుకడు వేయకుండా కార్యకర్తలకు తోడుగా ముందుకెళ్ళానని, పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమానైనా విజయవంతంగా చేపట్టానని తెలిపారు. ఇతర పార్టీల నుంచి అవకాశాలు వచ్చిన సైద్ధాంతిక నిబద్ధతతో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇలాంటి సమయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. తనలాంటి వారిని విస్మరించి, పార్టీ బలోపేతమైన తర్వాత చేరిన వారికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడం బాధాకరమని సుగుణాకర్ రావు నిర్వేదం వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లోను ఇదే వైఖరి అవలంబించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అదే సంస్కృతిని మళ్లీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సైతం అవలంబించడం దురదృష్టకరమని వాపోయారు. ఈ విధమైన సంస్కృతి పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని సూచించారు. ఈ విషయంలో అధిష్టానం పునర్ ఆలోచించి తనకు టికెట్ కేటాయించాలని సుగుణాకర్ రావు విజ్ఞప్తి చేశారు. తిరిగి తనకు టికెట్ కేటాయిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి వస్తానని సుగుణాకర్ రావు స్పష్టం చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ముందే ప్రకటించాయి. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు కమలం పార్టీ ముందుగా అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్, బీఆర్ఎస్ కు సవాల్ విసిరింది. కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసే కసరత్తు చేస్తోంది.

## బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి..

తాడ్వాయి : బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని, బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు, ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్లు కాక లింగయ్య, రేగ నరసయ్యలు అన్నారు. బుధవారం టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు మండలంలోని కాటాపూర్, బీరెల్లి గ్రామాల ఎంపిటిసి పరిధిలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హాయంలోనే మండలంలోని కాటాపూర్, బీరెల్లి, రంగాపూర్ గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. మిషన్ కాకతీయతో అన్నారం పెద్ద చెరువు, పంబాపూర్ చెరువు, బీరెల్లి చెరువు, నర్సాపూర్ చెరువు ల అభివృద్ధి జరిగిందన్నారు. కాటాపూర్ లో సబ్‌స్టేషన్ ఏర్పాటు, సబ్ స్టేషన్ ఏర్పాటు, నిరు పేదలకు ఇంటి స్థలాలపంపిణీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ జరిగిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కూడా బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. గ్రామాల్లో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. అనంతరం కాటాపూర్ ఎంపీటీసీ పరిధి బీఆర్ఎస్ సమన్వయ కమిటీ లో దొడ్డి రంజిత్, దానక నర్సింగారావు, తడక సాయి, ఎస్ డి వహీద్, ఇందారపు లాలయ్య, మైపతి లక్ష్మీ నర్సయ్య, సాయిరి లక్ష్మీ నర్సయ్య, అప్పాజీ రతన్, తాటి శ్రీను ,ఇటికారి కృష్ణ, బీరెల్లి ఎంపీటీసీ పరిధిలో సమన్వయ కమిటీ సభ్యులు గా బాసాని రామకృష్ణ, నూశెట్టి రాము, బక్క శ్రీను, మెస్సు శ్రీను, పెనక విశ్వనాథం, బాడిష శంకర్, ఇర్ప విష్ణు, ఇర్ప ప్రసాద్ సభ్యులతో కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాసరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, సీనియర్ నాయకులు ముంద్రాతి రాజమౌళి, మండల సమన్వయ కమిటీ సభ్యులు గోపెన బోయిన కొమరయ్య, జీడి బాబు,పాయం నరసింహారావు, కొండూరి నరేష్, మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, రంగు సత్యం, మాజీ సర్పంచులు పుల్లూరి గౌరమ్మ, పులి పెద్ద నరసయ్య గౌడ్, మేడిశెట్టి నరసింహయ్య, మేడిశెట్టి మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ వహీద్, మాజీ మండల కో ఆప్షన్ మెంబెర్ దిల్వర్ ఖాన్, పాలకుర్తి బాబు,పల్లేర్ల మహేశ్వర చారి, లంజపెల్లి వెంకటేష్, దిడ్డి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ


**-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-గ్రామ సభల ద్వారా తుది లబ్ధిదారుల ఎంపిక**

**-జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు**

**-వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తింపు**

**-ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



మంథని: అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మి భారతి ఫంక్షన్ హల్ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన మంథని నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, అనర్హులనుఎంపిక చేసి గ్రామ సభ ల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు. గ్రామ సభ ల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసాపథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ , సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్నిప్రారంభించిందని, 2023–24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు.

# పుప్పాలగూడ జంట హత్యల కేసులో..

## మృతులను గుర్తించిన పోలీసులు

హైదరాబాద్: నగరంలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పుప్పాలగూడలో చోటుచేసుకున్న జంట హత్యల కేసులో పోలీసులు పురోగతి సాధించారు. అనంత పద్మనాభస్వామి ఆలయ గుట్టల వద్ద దారుణ హత్యకు గురైన యువతి, యువకుడిని గుర్తించారు. యువకుడిని మధ్యప్రదేశ్‌కు చెందిన అంకిత్ సాకేత్‌గా, యువతిని ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందుగా గుర్తించారు. సాకేత్ హౌస్ కీపింగ్ చేస్తూ నానక్‌రామమ్‌గూడలో ఉంటున్నాడు.

ఎల్బీనగర్‌లో నివాసం ఉంటున్న బింధుకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతులిద్దరికి గతంలోనే పరిచయం ఉన్నట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కాగా, ఈనెల 8న బిందును ఎల్బీనగర్ నుంచి తీసుకొచ్చిన అంకిత్.. నానక్‌రామ్‌గూడలోని తన స్నేహితుడి వద్ద ఉంచాడు. దీంతో ఆమె కనిపించకుండా పోయినట్టు వనస్థలిపురంలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మరోవైపు అంకిత్ అదృశ్యమైనట్టు గచ్చిబౌలిలో కేసు నమోదయింది. కాగా, ఈ నెల 11న ఇద్దరిని హత్యచేసినట్టు




పోలీసులు భావిస్తున్నారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమని భావిస్తున్నారు. బిందు కుటుంబ సభ్యులపై అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

# పండుగ పూట..ప్రమాదం..

- ఐలమ్మ విగ్రహ దిమ్మె వద్ద రోడ్డు ప్రమాదం
- యువకుడి తలకు తీవ్ర గాయాలు..రక్తస్రావం
- మరో యువకుడి కాలుకు గాయం

బెజ్జంకి: సంక్రాంతి పండుగ పూట యువకుడి తలకు తీవ్ర గాయాలై రక్తస్రావ్వమగా..మరో యువకుడి కాలుకు గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మంగళవారం రాత్రిపూట చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి అనుబంధ గ్రామం ఎల్లంపల్లికి చెందిన బోనగిరి మహేందర్ తన స్నేహితుడు ఈర్ల రాజశేఖర్ టీఎస్ 10 ఈహెచ్ 6160 ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు.ఈ క్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహం దిమ్మె వద్ద ప్రమాదం జరిగింది.ఘటన స్థలాన్ని పోలీసుల పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నామని.. తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగిన మహేందర్ ను మేరుగైన చికిత్స




నిమిత్తం కరీంనగర్ పట్టణంలోని అపోలో రీచ్ ఆస్పత్రికి మరో యువకుడు రాజశేఖర్ ను కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు. సంఘటపై విచారణ చేపడుతామని ఎస్ఐ తెలిపారు.

# టీసీఎస్ లో 40 వేల ఉద్యోగాలు

హైదరాబాద్: ఈ ఏడాది 40 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోవాలని యోచిస్తోంది. ఈ మేరకు ఐటీ దిగ్గజం చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన కంపెనీ నియామకాలు, డిమాండ్, ఏఐ-ఫస్ట్ ఆర్గనైజేషన్‌గా మారడం వంటి వాటి వాటిపై ఈ సందర్భంగా వివరించారు. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్య 5 వేల మందికి తగ్గించినట్లు టీసీఎస్ తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్య తగ్గినప్పటికీ, కంపెనీ వృద్ధిపై దీని ప్రభావం పడలేదన్నారు. వార్షిక ప్రాతిపదికన నియామకాలు చేపడతామని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు ఉద్యోగుల భర్తీకి సంబంధించిన బ్యాలెన్స్ జరుగుతుంది. తద్వారా 2025లో కంపెనీ వృద్ధి రేటు గణనీయంగా పెరుగుతుందని లక్కడ్ చెప్పారు. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా ఫ్రెషర్లకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని కంపెనీ వివిధ విభాగాల్లో మరింతగా అనుసంధానం చేస్తోందని, ఈ0, ఈ1, ఈ2, ఈ3 వంటి అన్ని స్థాయిల్లో ఇది చాలా ముఖ్యమైన నైపుణ్యమని లక్కాడ్ తెలిపారు. అందుకే టీసీఎస్ సంస్థలో ఉద్యోగం పొందాలనుకునే వారు కేవలం కోడింగ్ నైపుణ్యాలు మాత్రమే కాకుండా వాటికి తగిన విద్యార్హత కూడా ఉండాలని ఆయన వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగుల సామర్థ్యం మెరుగుపడుతుందని, అంతేగానీ ఎవరి ఉద్యోగాలు పోవని స్పష్టం చేశారు. ముఖ్యంగా క్లయింట్-ఫేసింగ్, నాలెడ్జ్-ఇంటెన్సివ్ విభాగాల్లో ఏఐ కంటే మనుషుల సేవ భర్తీ చేయలేనిదని అన్నారాయన. ఎంట్రీ లెవెల్ ఈ0లో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్‌లు), వాటి అప్లికేషన్‌లపై ప్రాథమిక అవగాహన ఉండే వారు ఈ విభాగంలోకి వస్తారు.

ఈ1 లెవెల్‌లో ఉద్యోగులు ఒఒఓ ఒఖఎలతో పని చేయగలగాలి. ఇది ప్రాంప్ట్ ఇంజనీర్‌లకు సమానమైన నైపుణ్యం. ఈ 2 స్థాయిలో ఎఆూ ఉ వనింఎ సాధనాలను ఉపయోగించడంలో నైపుణ్యం కలిగి ఉండాలి. ఈ 3 అంతకంటే ఎక్కువ స్థాయిలలో ఏఐలో నైపుణ్యం, అవగాహన కలిగిన వారు, దాని అప్లికేషన్లలను అన్ని విభాగాల్లో ఉపయోగించేవారిని డీఫాల్ట్‌గా తీసుకుంటుంది.

# తెలంగాణ సెట్ తేదీల పరీక్షల ఖరారు

హైదరాబాద్: ఈ ఏడాది నిర్వహించబోయే పలు ప్రవేశ పరీక్షల తేదీలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్(ఎంసెట్) పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో ఈఏపీసెట్ (అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్) ఎగ్జామ్స్ ఉంటాయని ఉన్నత విద్యామండలి తెలిపింది. మే 2 నుంచి 5 వరకు ఈఏపీసెట్ (ఇంజినీరింగ్ స్ట్రీమ్) ఎగ్జామ్స్ ఉండనున్నాయి.

ఎంట్రెన్స్ పరీక్షలు – ముఖ్య తేదీలు

ఈఏపీసెట్ – ఏప్రిల్ 29, 30, 2025(అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్)
ఈఏపీసెట్ –మే 2 నుంచి 5,2025 ఈఏపీసెట్ (ఇంజినీరింగ్ స్ట్రీమ్).
ఈసెట్ – మే 12, 2025
ఎడ్ సెట్ – జూన్ 1, 2025
లాసెట్ – జూన్ 6 2025
ఐసెట్ – జూన్ 8, 9, 2025
పీజీఈసెట్ జూన్ 16 – 19, 2025.

ఇక గత డిసెంబర్ నెలలోనే ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణకు కన్వీనర్లను కూడా ఉన్నత విద్యా మండలి నియమించిన సంగతి తెలిసిందే. జేఎన్‌టీయూ హెచ్ ఆధ్వర్యంలో జరగనున్న ఈఏపీసెట్‌కి కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి.డీన్ కుమార్, పీజీఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ అరుణ కుమారిలను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మహాత్మాగాంధీ వర్సిటీ ఆధ్వర్యంలో ఐసెట్ జరగనుంది. దీనికి కన్వీనర్‌గా ప్రొఫెసర్ అలువల రవిని నియమించింది. ఉస్మానియా వర్సిటీ ఆధ్వర్యంలో ఈసెట్ నిర్వహించనున్నారు. ఇందుకు పి.చంద్రశేఖర్‌ని కన్వీనర్ గా నియమించగా? లాసెట్, పీజీఎల్ సెట్‌లకు బి.విజయలక్ష్మిని కన్వీనర్‌గా నియమించింది. టీజీఎడ్ సెట్ ను కాకతీయ వర్సిటీ నిర్వహించనుంది. దీనికి ప్రొఫెసర్ బి. వెంకట్రామ్ రెడ్డిని కన్వీనర్ గా నియమించింది. ఇక పాలమూరు వర్సిటీ ఆధ్వర్యంలో జరగనున్న పీఈసెట్‌కి ఎన్.ఎస్ దిలీప్‌ని కన్వీనర్‌గా నియమిస్తూ ఉన్నత విద్యా మండలి ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా పరీక్ష తేదీలను కూడా ఖరారు చేయటంతో? ప్రవేశ పరీక్షల ప్రక్రియ వేగవంతం అవ్వనుంది. త్వరలోనే ఆయా సెట్ల కన్వీనర్లు? ప్రత్యేకంగా నోటిఫికేషన్లు జారీ చేస్తారు. ఇందులో దరఖాస్తుల స్వీకరణ, ఎంట్రెన్స్ ఎగ్జామ్ తేదీలు, కౌన్సిలింగ్ ప్రక్రియ, సీట్ల కేటాయింపు వంటి వివరాలను ప్రకటిస్తారు.

# ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో
- ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత

రాజన్న సిరిసిల్ల: జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ. తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన కూనవేణి నర్సయ్య గ్రామ సర్వే నెంబర్ 464/4లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బుస్స లింగం గ్రామ సర్వే నెంబర్ 365/అ/2లో ఎకరం ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు.

జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఉత్తర భారతదేశంలో పెరిగిన చలి తీవ్రత

**చలి పెరగడంతో ఆయా ప్రాంతాలను కమ్మేసిన దట్టమైన పొగమంచు**

**దేశ రాజధాని ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు**

న్యూ డిల్లీ;ఉత్తర భారతదేశంలో చలి తీవ్రత పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీ సహా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, బీహార్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణికిపోతున్నారు. చలి పెరగడంతో ఆయా ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది.దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం కనిష్ట ఉష్ణోగ్రతలు 6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఢిల్లీ ? ఎన్సీఆర్ ప్రాంతాల్లో దృశ్యమానత అధ్వానస్థితికి చేరింది. పలు ఏరియాల్లో విజిబిలిటీ జీరోకు పడిపోయింది. రోడ్డుపై ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. పొగమంచు కారణంగాఢిల్లీలో విమాన, రైలు సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఉదయం 6 గంటలకు విజిబిలిటీ 100 మీటర్లుగా నమోదైంది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 200కిపైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని విమానాలను రద్దు చేయగా.. మరికొన్నింటిని దారి మళ్లించారు. విమాన సర్వీసులు ఆలస్యం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఇండిగో, స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియా సహా పలు విమాన సంస్థలు తమ ప్రయాణికులకు ముందుగానే పలు సూచనలు చేశారు.పొగమంచు కారణంగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని.. ఫ్లైట్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించాయి.

మరోవైపు దట్టమైన పొగమంచు కారణంగా కనీసం 26 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. బుధవారం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, సాయంత్రం?శం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. 8 గంటల సమయంలో ఢిల్లీలో ఏక్యూఐ లెవల్స్ 332గా నమోదయ్యాయి.

# బీబీనగర్ ఎయిమ్స్ లో హెచ్ఎంపీవీ

## వైరల్ డయాగ్నస్టిక్ రీసెర్చ్ లాబోరేటరీ

హైదరాబాద్: కొవిడ్ తర్వాత చైనాలో పుట్టుకొచ్చిన హెచ్ఎంపీవీ కేసులు.. అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. పొరుగునే ఉన్న భారత్ ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. కొవిడ్ సమయంలోని అనుభవాలతో ముందస్తు జాగ్రత్తగా వైద్యారోగ్య శాఖ అనేక ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా.. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అనుమానిత హెచ్ఎంపీవీ కేసుల్ని పరిశీలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది ఇందులో భాగంగా తెలంగాణలోనూ హెచ్ఎంపీవీ పరీక్షలు జరిపేందుకు అవకాశం కల్పించిన కేంద్రం.. యాదాద్రి భువనగిరిలోని బీబీనగర్ ఎయిమ్స్ లో ఈ మేరకు ఏర్పాట్లు చేసింది.రాష్ట్రంలో హెచ్ఎంపీవీ అనుమానిత కేసులను గుర్తిస్తే బీబీనగర్ ఏయిమ్స్ ఆస్పత్రిలోని వైరల్ డయాగ్నస్టిక్ రీసెర్చ్ లాబోరేటరీలో పరీక్షించనున్నారు. కోవిడ్ తో పోలిస్తే హెచ్ఎంపీవీ వైరస్ కేసులు ప్రస్తుతానికి భారత్ లో తక్కువగానే నమోదవుతున్నాయి. అందులోనూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కేసుల సంఖ్య మరీ తక్కువగా ఉంది. దీంతో.. ఊపిరి పీల్చుకుంటున్న రాష్ట్ర వైద్యాధికారులు.. ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ప్రయోగశాల ఏర్పాటు కోసం కేంద్రాన్ని అభ్యర్థించారు. కాగా.. ఈ ప్రయోగశాలలో ఇప్పటి వరకు పది నమూనాలను పరీక్షించగా అన్ని నెగిటివ్ వచ్చినట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి ఇటీవల దేశవ్యాప్తంగా అక్కడక్కడా నమోదవుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో కేసులు లేకపోవడం ఉపశమనం కలిగించే అంశమని అంటున్నారుహెచ్ఎంపీవీ పరీక్షల కోసం భారత వైద్య పరిశోధన మండలి ? ఐసిఎంఆర్ దేశవ్యాప్తంగా 41 వైరాలజీ ప్రయోగశాలలో నమూనాలను పరీక్షించేందుకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అందులో.. తెలంగాణ రాష్ట్రంలో హెచ్ఎంపీవీ అనుమానిత కేసులను బీబీనగర్ ఎయిమ్స్ కు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర వైద్యారోగ్య సూచించింది. వీఆర్డీఎల్ మోడల్ అధికారిగా డాక్టర్ రాహుల్ నారంగ నియమితులయ్యారు. జలుబు, దగ్గు, తుమ్ములు, గొంతు నొప్పి ఉన్న వారందరికీ హెచ్ఎంపీవీ వైద్య పరీక్షలు చేయటం వీలయ్యే పని కాదని అధికారులు అంటున్నారు. అందుకోసమే ఇన్‌ఫ్లూయంజా, ఆర్ఎస్‌వీ(రెస్పిరేటరీ సింక్రిటియల్ వైరస్), సార్స్ కోవ్-2 పరీక్షల్లో నెగెటివ్ వస్తేనే హెచ్ఎంపీవీ పరీక్ష నిర్వహించనున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అనుమానాలు ఉన్న నమూనాలను ఎయిమ్స్ తీసుకువచ్చి ఇక్కడ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో పాజిటివ్ వస్తే ఉన్నతాధికారులకు నివేదించి, బాధ్యతలకు వైద్య సహాయం అందించనున్నారు. ఈ మేరకు బీబీనగర్ ఎయిమ్స్ లో పరీక్షా కిట్లు, ఇతర సామాగ్రిని సిద్ధంగా ఉంచినట్లు అధికారులు వెల్లడించారు.

# సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలి

- ఆర్టీఐ 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణలో మహాముత్తారం ఎంపిడిఓ శ్రీనివాసరావు

మల్హర్ రావు/మహాముత్తారం: యునైటెడ్ ఫోరమ్ పర్ (ఆర్టీఐ) సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని మహాముత్తారం ఎంపిడిఓ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు.అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని,ఈ చట్టాన్ని




దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలని కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మహాముత్తారం మండల కన్వీనర్ కాసర్ల రాజ్ కుమార్, సభ్యుడు రాజసమ్మయ్య,ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.. బుధవారం

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సాధారణ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం రూపొందించిన పోస్టర్ ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని,విద్యార్థులకు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు.జిల్లా అధికారులను సైతం గురుకులాలో ఒక రోజు బస చేయాలని బాధ్యతలు అప్పజెప్పారని అన్నారు.

అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధృవపత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి,,దుమల రాజ్ కుమార్ ,సొల్లు సురేందర్ ,శేఖర్ గౌడ్,రమణ రావు,గువ్వుల అంజయ్య,కుడుకల లక్ష్మణ్,జుంబర్తి శంకర్,పుల్ల మల్లయ్య ,కొలగానీ సత్యం,రవి,వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అబల కాదు సబల

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సైదులు

హలియా: మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ విజయపదంలో దూసుకెళ్తున్నారని మహిళా అబల కాదు సభలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు అన్నారు. హాలియాలో మూడో వార్డులో సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలపై తాడులో దౌర్జన్యాలు అకృత్యాలు పెరిగితంగా పెరుగుతున్నాయని వాటిని అరకట్టడంలో సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు. మహిళలని గౌరవించే అభివృద్ధి పరిచిన చోటనే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. స్త్రీ లేనిదే సమాజం లేదని అన్ని రంగాల్లో రాణించాలని రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలు ఇందు గలరు అందు లేరని సందేహం లేదు ఎందెందు చూసినా అందందే మహిళలు ఉన్నారని అన్నారు. రంగవల్లిలను




ప్రోత్సహించి సహకరించిన దాతలు మంద నర్సిరెడ్డి, సైదులు, దేవనబోయిన రాజేష్, గడ్డం రమణయ్య, సాంబయ్య ఎక్కలూరి శ్రీనివాసరెడ్డికి, ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# ఖాళీగా భాగ్యనగరం...

హైదరాబాద్: హైదరాబాద్ వీధులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. విద్య, ఉద్యోగ, వ్యాపారం కోసం భాగ్యనగరంలో నివాసం ఉంటున్నవారు సంక్రాంతి సందర్భాగా సొంతూళ్లకు వెళ్లారు. నిత్యం రద్దీగా ఉండే భాగ్యనగరం రోడ్లన్నీ ఖాళీగా మారాయి. సిటీ అంతా నిర్మానుష్యంగా మారింది. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు రద్దీగా మారాయి. హైదరాబాద్ వాసులు సొంతూళ్లు బాట పట్టారు. దీంతో నగరం నిర్మా నుష్యంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే హైటెక్‌సిటీ, మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. సాధారణ రోజుల్లో హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు తెలియనవి కాదు. సంక్రాంతి పండుగ, వరుస సెలవుల నేపథ్యంలో ప్రజలంతా తమ సొంతూళ్ల బాట పట్టారు. ఫలితంగా రద్దీగా ఉండే నగరం బోసిపోయింది. ఒక మోస్తరుగా జనసంచారం కనిపించినా ఆదివారం కావడంతో మిగిలిన వారు కూడా పల్లె బాట పట్టారు. నగరంలో నిత్యం కనిపించే ట్రాఫిక్ కష్టాలు.. ప్రస్తుతం విజయవాడకు వెళ్లే దారిలో టోల్ ప్లాజాల వద్ద కనిపిస్తున్నాయి. హైదరాబాద్– విజయవాడ 65వ జాతీయ రహదారిపై సంక్రాంతి వాహనాల రద్దీ కొనసాగుతోంది. పంతంగి, కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. రవాణా అధికారుల అంచనా ప్రకారం.. ఒక్కరోజే 5 లక్షల మంది హైదరాబాద్ నుంచి విజయవాడకు బయలుదేరారు. బస్సులు, ప్రైవేటు బస్సులు, రైళ్లు, విమానాల ద్వారా దాదాపు 2లక్షల మంది, మరో 2లక్షల మంది తమ సొంత వాహనాలు, క్యాబ్‌ల్లో వెళ్లారు. విపరీతమైన రద్దీ నేపథ్యంలో చిల్లకల్లు, కీసర టోల్‌ప్లాజాల వద్ద భారీ సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. వరుస సెలవులు రావడంతో ఉద్యోగులు, పిల్లలు అందరూ పండుగ సంబురాలను సొంతూరులో జరుపుకోవడానికి పల్లె బాట పట్టారుతీరిన బస్సులు, కిక్కిరిసిన ప్రయాణికులతో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. ఎంజీబీఎస్, జూబ్లీ బస్‌స్టేషన్లలో అడుగుతీసి అడుగుపెట్టలేని పరిస్థితి కనిపించింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు కూడా ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఇక ప్రైవేటు వాహనాలు, సొంత వాహనాల్లో పల్లెలకు పోయే ప్రయాణికులతో నగర శివార్లలోని రోడ్లన్నీ రద్దీగా మారాయి. ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బి, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల నుంచి టీజీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాలు నెమ్మదించాయి. ట్రాఫిక్ సాఫీగా సాగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. చౌటుప్పల్, సూర్యాపేట పట్టణంలో ఎన్‌హెచ్–65పై ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఏడాదితో పోల్చితే ఏపీ వైపు వెళ్లే వాహనాల సంఖ్య 30 శాతం పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పండుగ సందర్భంగా సికింద్రాబాద్ పరిసరాల నుంచి చర్లపల్లి టెర్మినల్‌కు వెళ్లి వచ్చేందుకు ఆర్టీసీ 146 సీటీ బస్సులను నడుపుతోంది.

# 150 శాతం పెరిగిన విమానయానం

అలహాబాద్: ప్రయాగ్‌రాజ్ ఇప్పుడు ప్రత్యక్ష.. వన్–హాప్ విమానాల ద్వారా 20కి పైగా గమ్యస్థానాలకు కనెక్ట్ చేశారు. గత కుంభ్ సమయంలో కేవలం ఒక (ఢిల్లీ)తో పోలిస్తే, ఈ సంవత్సరం మేళాకు యాత్రికులు, ఇతర పర్యాటకులను చేర్చడంలో విమానయానం కీలక పాత్ర పోషిస్తోందని ఈక్సిగో గ్రూప్ సీఈవో అలోకే బాజ్‌పాయ్ చెప్పారు.. ఇక్సిగోలో విమాన బుకింగ్‌లలో నగరం సంవత్సరానికి 162 శాతం పెరుగుదల నమోదు చేయడంలో ఆశ్చర్యం లేదన్నారు. వారణాసి, లక్నో వంటి సమీప విమానాశ్రయాలు బుకింగ్‌లలో వరుసగా 127. 42 శాతం వృద్ధిని సాధించాయి. ఈ మహాకుంభ్ ప్రారంభ ? ముగింపు వారాల్లో ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందని మేక్ మై ట్రిప్ సహ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈవో రాజేష్ మాగో తెలిపారు. ప్రయాగ్‌రాజ్ కోసం శోధనలు సంవత్సరానికి 23 రెట్లు పెరిగినట్లు తెలిపారు. కోవిడ్ పూర్వ స్థాయిల కంటే తక్కువగా ఉన్న సమయంలో మహా కుంభ్ విదేశీ పర్యాటకుల రాకపోకలను పెంచుతుందని భావిస్తున్నారు. ఈ కుంభ్‌లో విదేశీ పర్యాటకుల సంఖ్య మునుపటి వాటి కంటే చాలా ఎక్కువగా ఉందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహ్రా పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ టూరిజం శాఖ చేపట్టిన భారీ ప్రచార కార్యక్రమం సత్ఫలితానిస్తుందన్నారు. విమానాలతో పాటు రైళ్లు కూడా మహా కుంభానికి వెళ్లే పర్యాటకులతో రద్దీగా ఉన్నాయి. "ప్రయాగ్‌రాజ్ కోసం రైలు బుకింగ్‌లు సంవత్సరానికి 187 శాతం పెరిగాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, బుకింగ్‌లలో 57 శాతం సోలో ట్రావెలర్లు, 39 శాతం మహిళలు ఉన్నారు. గ్రూప్ బుకింగ్‌లు 43 శాతం ఉన్నాయి," అని ఇక్సిగో ట్రైన్స్,సీఈవో దినేష్ కుమార్ కోథా తెలిపారు. ప్రధాన మెట్రో నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్, చుట్టుపక్కల విమానాశ్రయాలకు వన్–వే విమాన ఛార్జీలు 30 రోజుల ముందుగా బుక్ చేసుకుంటే సగటున రూ. 7,000–10,000 మధ్య ఉంటుంది. అయితే, భోపాల్–ప్రయాగ్‌రాజ్ వంటి కొన్ని రూట్‌లలో అత్యధిక డిమాండ్.. పరిమిత విమాన లభ్యత కారణంగా ఛార్జీలు రూ. 17,000 వన్–వేకి పెరిగాయి. పవిత్ర స్నానం తేదీల కంటే ముందు ప్రయాణానికి ఛార్జీలు కూడా ఎక్కువగా ఉన్నాయి . ఉదాహరణకు, ఈక్సిగో ప్రకారం, ముంబై వంటి కీలకమైన మెట్రోల నుండి జనవరి 27న నాన్–స్టాప్ విమానాలకు వన్–వే రూ. 27,000. ప్లాట్‌ఫారమ్ మహా కుంభ్ కోసం మైక్రోసైట్‌ను కూడా ప్రారంభించింది.. ఇందులో ప్రయాణం, వసతి ఎంపికలు, భద్రతా చిట్కాలు, ఆచారాలు, కార్యకలాపాలు.. తదితర వివరాలు ఉన్నాయి. జైపూర్, బెంగళూరు, నాగ్‌పూర్, కొచ్చి, ముంబై వంటి నగరాల నుండి ప్రయాగ్‌రాజ్‌కి విమాన ఛార్జీలు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 3 రెట్లు పెరిగాయని క్లియర్‌ట్రిప్ చీఫ్ బిజినెస్ అండ్ గ్రోత్ ఆఫీసర్ అనుజ్ రాఠీ తెలిపారు. ఢిల్లీ–ప్రయాగ్‌రాజ్, ముంబై–వారణాసి కీలకమైన ఫీడర్ రూట్‌లలో ట్రాఫిక్ పెరుగుతోందని కాక్స్ ఌ కింగ్స్ ప్రెసిడెంట్ రామలింగం ఎస్ అన్నారు. అహ్మదాబాద్, పూణే వంటి టైర్ 2 నగరాల నుండి ఉత్తరప్రదేశ్‌లోని గమ్యస్థానాలకు అనుసంధానించే విమానాలు కూడా అధిక డిమాండ్ తో ధరలు పెరిగాయి. విమాన ఛార్జీలు మహా కుంభ తేదీలలో 70 శాతం పెరిగాయి. ఈ మహా కుంభ్ లో 2,000 టెంట్‌లతో కూడిన మినీ సిటీకి బలమైన డిమాండ్ కనిపిస్తోందని, భక్తులు పవిత్ర స్థలంలో దగ్గరగా లీనమయ్యే అనుభూతిని కోరుకుంటున్నారని మాగో చెప్పారు. గుడారాల విషయానికొస్తే, లగ్జరీ నుండి డార్మిటరీ వరకు విస్తృత ఎంపిక ఉంది. ప్రైవేట్ సంస్థలు, కార్పొరేట్లచే నిర్వహించబడే గుడారాలు, ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్) వంటి మతపరమైన సంస్థలు కూడా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముందే.. రోజుకు 1.5 నుండి 2 కోట్ల మంది సందర్శకులు వస్తారని అంచనా వేయడంతో, అనేక రకాల వసతి ఎంపికలను అందుబాటులోకి తెచ్చినట్లు పిట్టీ తెలిపారు. ఒక టెంట్‌కి రాత్రికి 12,500 నుంచి 50,000 రూపాయల వరకు ఖర్చవుతుందని కులకర్ణి సూచించారు. అల్టిమేట్ ట్రావెలింగ్ క్యాంప్ విలాసవంతమైన గుడారాల వంటి ప్రీమియం డిగ్‌లు, ఒక రాత్రికి రూ. 1 లక్ష ధరతో, రాచరికపు స్నానపు రోజులతో సహా కీలక తేదీల కోసం ఇప్పటికే పూర్తిగా బుక్ అయ్యాయి.. ఐఆర్సీటీసీ మహాకుంభ్ గ్రామ్, యూపిఎస్టీడీసీ టెంట్ కాలనీ వంటి ఇతర ఎంపికలు బేసిక్ నుండి డీలక్స్ వరకు వివిధ రకాల గదులను అందిస్తున్నాయి.. వీటి ధరలు రాత్రికి రూ. 1,500 నుండి రూ. 35,000 వరకు ఉంటాయని పిట్టీ చెప్పారు. ఈ ప్రాంతంలోని లగ్జరీ హోటళ్లు రాత్రికి రూ. 11,000 నుండి రూ. 30,000 వరకు వసూలు చేస్తున్నాయి.. కొన్ని ప్రీమియం సంస్థలు రూ. 40,000 వరకు ఉన్నాయి. ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ప్రయాగ్‌రాజ్ హోటల్ బుకింగ్‌లలో 10 రెట్లు పెరిగింది.. ఇక జనవరి ? ఫిబ్రవరిలో జరిగే మహా కుంభ తేదీల సమయంలో హోటళ్లు ఇప్పటికే 85 శాతానికి పైగా బుక్ అయ్యాయి.. జనవరి 13న ప్రారంభమైన మహా కుంభం ఫిబ్రవరి 26 వరకు కొనసాగుతుంది. ప్రీమియం ? మిడ్–రేంజ్ హోటళ్లు నెలల ముందే పూర్తిగా బుక్ అయ్యాయి. మిగిలిన వసతి గృహాలు కుంభం కాని నెలలతో పోలిస్తే 50–60 శాతం ధరలను పెంచుతున్నాయి. సమీప నగరాలు, వారణాసి, లక్నోలకు డిమాండ్ పెరుగుతోంది. అక్కడ, హోటళ్ల బుకింగ్‌లు 40–50 శాతం పెరిగాయి.. 45 రోజుల్లో సుమారు 40 కోట్ల మంది భక్తులు ప్రయాగ్రాజ్కు వస్తారని ప్రభుత్వ అంచనా వేసింది.. ఈ నేపథ్యంలో పర్యాటక రంగం వృద్ధి మరింత పెరగనుంది.

# కుంభమేళలో పోటెత్తిన భక్తజనం

అలహాబాద్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా నాల్గవ రోజుకు చేరుకుంది. ఈ మహాకుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు మూడో రోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటు న్నారు. భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళా కు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది. ప్రపంచం లోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా–యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు. మకర సంక్రాంతి రోజున అంటే జనవరి 14నాడు 3.5 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంఖ్య నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ప్రపంచంలోని 234 దేశాల్లో కేవలం 45 దేశాల్లో మాత్రమే 3.4 కోట్లకు పైగా జనాభా ఉంది. అంటే 189 దేశాల జనాభా కంటే పెద్ద జనసమూహం ఒకేసారి సామూహిక స్నానానికి సంగం నగరికి చేరుకుంది. ఇది దేవుని పట్ల ప్రజలకు ఉన్న నిజమైన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మకర సంక్రాంతి రోజున, భక్తులు గంగలో స్నానమాచరించిన వెంటనే, కుంభం నుండి అమృతం చిందినట్లు త్రివేణి సంగమం చుక్కలు చిమ్మడం ప్రారంభించాయి. వివిధ అఘోరాలకు చెందిన సాధువులు మంగళవారం మహాకుంభంలో మొదటి 'అమృత స్నాన్' తీసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంగమం వద్ద జనం భారీగా తరలివచ్చారు. మహా కుంభ్‌లోని చాలా అఘోరాలకు బూడిద ధరించిన నాగ సాధువులు నాయకత్వం వహించారు. వారు తమ క్రమశిక్షణ, సాంప్రదాయ ఆయుధాలపై పట్టుతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. నైపుణ్యంతో ఈటెలు, కత్తులు పట్టుకోవడం నుండి ఉద్వేగభరితంగా డ్రమ్ములు వాయించడం వరకు, వారి ప్రదర్శనలు పురాతన సంప్రదాయాల ఉత్సాహభరితమైన వేడుక అని అధికారిక ప్రకటన తెలిపింది. మహాకుంభ్‌లో పురుష నాగ సాధువులే కాకుండా, పెద్ద సంఖ్యలో మహిళా నాగ సన్యాసులు కూడా అమృత స్నానం అచరించారు. మహా కుంభం మొదటి ప్రధాన స్నానం సోమవారం 'పౌష్ పూర్ణిమ' సందర్భంగా జరిగింది. అయితే అఘోరాలు, హిందూ మతాల సభ్యులు మకర సంక్రాంతి రోజున వారి మొదటి స్నానం చేశారు. శ్రీ పంచాయతీ అఘోరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఘోరా మొదట 'అమృత స్నాన్' తీసుకున్నారు. మహాకుంభ్‌లో వేలాది మంది అఘోరాలు పాల్గొంటున్నారు. అమృత స్నాన్ సందర్భంగా హెలికాప్టర్ నుంచి భక్తులపై గులాబీ రేకుల వర్షం కురిపించారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరా లకు ఒకసారి పూర్ణ కుంభం నిర్వహిస్తారు. అయితే 12 పూర్ణ కుంభాల తర్వాత 144 సంవత్సరాలకు ఒకసారి మహాకుంభం జరుగుతుందని మహానిర్వాణి అఖారాకు చెందిన మహామండలేశ్వర చేతన్‌గిరి మహారాజ్ అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం భక్తులకు అరుదైన వరం. 68 మంది మహామండలేశ్వరులు, మహానిర్వాణి అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు అమృత స్నానంలో పాల్గొన్నారు. 35 మంది మహామండలేశ్వ రులు, నిరంజని అఘోరాకు చెందిన వేలాది మంది నాగ సాధువులు అమృత స్నాన్‌లో పాల్గొన్నారు. ఇది కాకుండా, జునా అఘోరా, ఆవాహన్ అఘోరా, పంచాగ్ని అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు కూడా అమృత్‌లో స్నానం చేశారు. ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధే శానంద గిరి నేతృత్వంలోని కిన్నార్ అఘోరా సభ్యులు కూడా జునా అఘోరాతో పాటు పవిత్ర స్నానమాచరించారు. పెద్ద రథంలో ఘాట్ వద్దకు చేరుకున్న నాగ సాధువుల బృందం అనుసరించింది. నాగ సాధువులు ఈటెలు, త్రిశూలాలను ధరించి, వారి శరీరాలపై బూడిద పూసుకుని, కొన్ని గుర్రాలతో ఊరేగింపుగా రాజ స్నానానికి బయలుదేరారు. జుట్టులో పువ్వులు, మెడలో దండ, చేతిలో త్రిశూలంతో మహాకుంభానికి ఆధ్యాత్మిక వైభవాన్ని జోడించింది

# కరీంనగర్ లో కాలువకు గండి..

కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతం అయింది. ఈనెల ఒకటి నుంచి సాగునీటిని విడుదల చేస్తున్న అధికారులు కాలువలపై పర్యవేక్షణ లేకుండా పోయింది. మిడ్ మానేర్ నుంచి రైట్ సైడ్ కెనాల్ కు 250 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆ నీరు తోటపల్లి రిజర్వాయర్ నుంచి మానకొండూర్ హుస్నాబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందుతుంది. తిమ్మాపూర్ మండలం పీచుపల్లి నుంచి మానకొండూరు మండలం చెంజర్ల వరకు ఉన్న ఉపకాలువకు నీటిని విడుదల చేశారు. మెట్ట ప్రాంతమైన చివరి ఆయకట్టు చెంజర్లకు సాగునీరు అందాలంటే కాస్త ఎక్కువ నీరు వదిలారు. దీంతో మన్నెంపల్లి వద్ద తెల్లవారుజామున వరద ఉధృతికి గండి పడింది. వెంటనే గ్రామస్థులు అధికారులకు సమాచారం అందించగా కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు. కాలువకు గండి పడంతో వరద నీరు మన్నెంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ముంచెత్తింది. పలు ఇళ్లలోకి వరద నీరు చేరింది. పండగ పూట పిండివంటలు చేసుకునేందుకు సిద్ధమైన ఎస్సీ కాలనీ వాసులు కాలువ నీరు ఇళ్లలోకి చేరడంతో సామాగ్రి తడిసి ముద్దయింది. పంట పొలాలు నీటమునగాయి. కాలువ గండితో పంట నష్టంతో పాటు ఇంట్లో సామాను తడిసి పండుగ పుట ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఎస్సీకాలనీ వాసులతోపాటు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మన్నెంపల్లి వద్ద కాలువకు గండి పడడం ఇది నాలుగోసారి. గతంలో గండి పడ్డప్పుడు గ్రామస్తుల ఆందోళనకు దిగి ఇక ముందు గండి పడకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా మట్టి పోసి వదిలేశారు. కాలువ పక్కన గుట్ట ఉండడంతో వరద నీరు పోయేందుకు అక్కడ డిపి ఏర్పాటు చేశారు. కాలువ లో వరద ఉధృతి ఎక్కువగా ఉండడం...మట్టితో పోసిన కట్ట కావడంతో గండి పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి కాంక్రీట్ తో కట్టను నిర్మించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం సీసీ తో కట్ట నిర్మించిన తర్వాతే కాలువకు నీటిని విడుదల చేయాలని మాజీ సర్పంచ్ అంజయ్య తో పాటు గ్రామస్తులు కోరుతు న్నారు కాలువ గండిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా తీశారు. గ్రామస్తులకు ఫోన్ చేసి కాలువ గండితో ప్రజలు పడ్డ ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకుని సహాయక చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ గండి పడ్డ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. కాలువ గండితో వరద నీరు పోటెత్తి ఇళ్ళలోకి నీళ్ళు చేరిన బాధితులను పరామర్శించి దైర్యం చేప్పారు. సహాయక చర్యలు ముమ్మరం చేసి నష్టపోయిన వారికి తగిన పరిహారం చెల్లించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కి ఫోన్ చేసి కాలువ గండితో గ్రామస్తులు రైతుల ఇబ్బందులు పడకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి సంజయ్ కోరారు. కాలువకు నీటిని నిలిపి వేసిన ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తు పనుల్లో నిమగ్నమయ్యారు.

# దుర్గం చెరువు 4 నెలల్లో శాశ్వత పరిష్కారం

హైదరాబాద్: దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ విషయంలో వివాదాలకు ఆస్కారం లేకుండా 4 నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. హైడ్రా కార్యాలయంలో దుర్గం చెరువు పరిసరవాసులతో ఆయన సమావేశమయ్యారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ విషయంలో వివాదాలకు ఆస్కారం లేకుండా చూస్తామన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణలో సంబంధిత ప్రభుత్వ శాఖలతో పాటు.. ఐఐటీ, బిట్స్‌పిలానీ, జేఎన్‌టీయూ వంటి విద్యా సంస్థల ఇంజినీర్లను కూడా భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ ఆర్ ఎస్సీ), సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, హెచ్ ఎండీఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి సమస్యకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. ఎన్‌ఆర్‌ఎస్సీ శాటిలైట్ ఇమేజీలను, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసిన తర్వాత తుది నివేదికను రూపొందిస్తామని రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి గతంలో హెచ్ ఎం డీఏ ఇచ్చిన ప్రిలిమనరీ నోటిఫికేషన్‌పై పరిసరప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను రంగనాథ్ పరిశీలించారు. ఆ తర్వాత నివాసితుల వాదనలను రికార్డు చేశారుఈ కార్యక్రమంలో మొత్తం 6 కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి వద్ద ఉన్న సమాచారాన్ని లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మెన్ గా ఉన్న రంగనాథ్ కు అందజేశారు. ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి అభ్యంతరాలను అందజేశారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించి 25 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరారు. 25 ఏళ్ల కాలంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఏనాడూ తమ వాదనలు ఇలా బహిరంగంగా వినలేదని చెప్పుకొచ్చారు. తమను హైడ్రా ప్రధాన కార్యాలయానికి పిలిపించి ఎఫ్‌టీఎల్ అంశంలో తమ అభ్యంతరాలను విని పరిష్కార మార్గాలు కనుక్కొంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కాలంలో ఎఫ్‌టీఎల్ పైన ఒక్కో విభాగం ఒక్కో లెక్క చెబుతోంది. మిగతా చోట్ల చెరువులు మాయం అయితే.. ఇక్కడ ఈ చెరువు ఎఫ్‌టీఎల్ పెరుగుతూ వస్తోంది. వాస్తవానికి 65.12 ఎకరాలు కాగా.. ఇప్పుడు ఒక్కో శాఖ ఒక్కో లెక్క చెబుతోంది. సామాజిక మాధ్యమాలు, కొన్ని మీడియా సంస్థలు తమను కబ్జాదారులుగా చూపెడుతున్నార?" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఖాళీగా ఉన్న స్థలాల్లో ఇల్లు కట్టుకోలేక పోతున్నామని? అలాగే అవసరాలకు తమ ఇంటిని అమ్మలేకపోతున్నామని పలువురు ఫిర్యాదు చేశారు. "2000 సంవత్సరంలో భారీ వర్షాలకు చెరువు నిండి.. చుట్టు పరిసర ప్రాంతాల్లో వరద నీరు నిలిచింది. దానిని పరిగణలోకి తీసుకునే ఎఫ్‌టీఎల్ అంటున్నార?. అప్పటి నుంచి వివాదం నెలకొంది. ఎఫ్‌టీఎల్ నిర్ధారించినప్పుడు తమ వాదనలను పరిగణలోకి తీసుకోవాలి" అని కాలనీ వాసులు కోరారు. అందరి వాదనలను పరిగణనలోకి తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. శాస్త్రీయ పద్ధతులు పాటించి ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ధారిస్తామన్నారు. లేక్ మేమోయిన్స్, గ్రామ రికార్డులు సర్వే నంబర్ల ఆధారంగా ఎవరూ ప్రశ్నించడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# కౌశిక్ రెడ్డిని అలా వదిలేశారేంటీ...

కరీంనగర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితులు తెస్తున్నారు. హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గం నుంచి తొలి సారి ఎన్నికయిన పాడి కౌశిక్ రెడ్డి ఆది నుంచి తలనొప్పులు తెచ్చిపెడుతున్నారు. వివాదాస్పద కామెంట్స్ చేయడమే కాకుండా దూకుడుగా వ్యవహరిస్తుండటం పార్టీకి ఒకరకంగా మైనస్ అనే చెప్పాలి. పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చారు. ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. మొన్నటి ఎన్నికల ప్రచారంలోనే పాడి కౌశిక్ రెడ్డి సంచలనం సృష్టించారు. తనను గెలిపించకుంటే కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యలు చేసుకుంటామని నియోజకవర్గ ప్రజలను ఎన్నికల సమయంలో బెదిరించారనే చెప్పాలి చివరకు ఎట్టకేలకు గెలిచినా బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడంతో ఆయన ఉత్త ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. అయితే గెలిచిన తర్వాత పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారినా పాడి కౌశిక్ రెడ్డి మాత్రం కారు పార్టీలోనే ప్రయాణిస్తున్నారు. అందరు ఎమ్మెల్యేల తీరు ఒకలా ఉంటే.. పాడి కౌశిక్ రెడ్డి తీరు మరొలా ఉంది. ఆయన ఎక్కడకు వెళ్లినా సమస్యే అవుతుంది. అసెంబ్లీ సమావేశాల్లోనూ పార్టీ తరుపున రెచ్చిపోవడం, స్పీకర్ తో చివాట్లు తినడం మామూలయిపోయింది. ఇక పార్టీ మారిన ఎమ్మెల్యేలపై పాడి కౌశిక్ రెడ్డి చేసే వ్యాఖ్యలు వారిని వ్యక్తిగతంగా ఇబ్బంది పెడుతున్నాయి. దీంతో వివాదం తీవ్రమై చివరకు కాంట్రవర్సీకి దారితీస్తుందనే చెప్పాలి. అనేక సార్లు వివాదాలకు కారణమైన పాడి కౌశిక్ రెడ్డిని మాత్రం కారు పార్టీ కంట్రోల్ చేయలేకపోతుందంటున్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కసారి గెలిస్తేనే ఇంత ఫైర్ చూపిస్తుంటే.. ఇక మరోసారి గెలిస్తే ఎలా ఉంటుందోనని ప్రజాప్రతినిధులు సయితం ముక్కున వేలేసుకుంటున్నారు. సొంత పార్టీ నేతలు కూడా పాడి కౌశిక్ రెడ్డి యాటిట్యూడ్ ను తప్పుపడుతున్నారు. కేవలం కేసీఆర్, కేటీఆర్ ల వద్ద మన్ననలను పొందేందుకే అలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. తాజాగా కరీంనగర్ లోనూ హుజూరాబాద్ ఎమ్మెల్యే సంజయ్ పై ఆయన దూకుడుతో వ్యవహరించిన తీరుపై రాజకీయ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఇప్పటికైనా కౌశిక్ రెడ్డిని కంట్రోల్ పెట్టకుంటే పార్టీకి నష్టమే తప్ప లాభమంటూ ఏమీ ఉండదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# ఎట్టకేలకు తీరిన పసుపుబోర్డు కల

నిజామాబాద్: నిజామాబాద్ పసుపు రైతులు చిరకాల ఆకాంక్ష నెరవేరింది. వారి పోరాటానికి ఫలితం దక్కింది. తతాము పండించే పంటకు మద్దతు ధర దక్కాలంటే.. పసుపు బోర్డు కావాలని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బోర్డు ప్రకటించిన కేంద్రం సంక్రాంతి రోజు రైతుల కల నెరవేర్చింది. నిజామాబాద్ అంటే తెలుగు రాష్ట్రాల రైతులకు గుర్తుకు వచ్చేది పచ్చ బంగారం(పసుపు పంట). మద్దతు ధర కోసం నిజాబాబాద్ పసుపు రైతులు దశాబ్దాలుగా పోరాటం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుచేస్తే తమ కష్టాలు తీరుతాయని ఉద్యమించారు. ఈ అంశం ఎన్నికల హామీగా కూడా మారిపోయింది. తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల కవితను ఒకసారి ఎంపీగా గెలిపించింది పసుపు రైతులే. తర్వాత ఓడిపోవడానికి కారణం కూడా పసుపు రైతులే. తనను గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తానని బాండ్ రాసి ఇచ్చిన ధర్మపురి అరవింద్ ఆలస్యంగా అయినా సాధించారు. దీంతో మరోసారి అదే రైతులు ఎంపీగా గెలిపించారు. దీంతో గెలిచినా ఆరు నెలల్లోనే పసుపు బోర్డును ఏర్పాటు చేయించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని 2025, జనవరి 14న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించారు. ఆయన వెంట ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా ఉన్నారు. మోదీ ఆశీర్వాదంతో నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటైందని తెలిపారు. ఇక పసుపు బోర్డు తొలి జైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు కేంద్రం జనవరి 13న ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారు. గంగారెడ్డి నిజామాబాద్ జిల్లా అంకాపూర్ రైతు. బోర్డు ఏర్పాటు చేసిన జిల్లా రైతుకే కేంద్రం తొలి చైర్మన్‌గా అవకాశం కల్పించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిగ్రీ వరకు చదువుకున్న గంగారెడ్డి తొలుత ఆర్‌ఎస్‌ఎస్‌లో పనిచేశారు. 1991 నుంచి 1993 వరకు అంకాపూర్ గ్రామకమిటీ అధ్యక్షుడిగా, 1993 నుంచి 1997 వరకు బీజేపీ ఆర్మూర్ మండల అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడిగా, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

బీజేపీ నిజాబాబాద్ జిల్లా కార్యదర్శిగా, రెండుసార్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2020 నుంచి బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇదిలా ఉంటే పసుపు బోర్డును 2023 అక్టోబర్ 1న మహబూబ్‌నగర్ బహిరంగ సభలో ప్రధాని మోదీప్రకటించారు. అక్టోబర్ 4న కేంద్ర వాణిజ్య శాఖ గెజిట్ జారీ చేసింది. అయితే ప్రధాన బోర్డు కార్యాలయం ఎక్కడ ఏర్పాటు చేసేది పేర్కొనలేదు. తాజాగా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. రైతుల కల నెరవేర్చింది. ఈ బోర్డు కోసం 2019 లోక్‌సభ ఎన్నికల్లో 176 మంది రైతులు నామినేషన్లు వేసి దేశం దృష్టిని ఆకర్షించారు. దీంతో ఆ ఎన్నికల్లో ఈసీ ఒక్కో పోలింగ్ బూత్‌లో 12 ఈవీఎంలు ఉపయోగించింది. ఇక ప్రధాని మోదీ పోటీచేసిన వారణాసిలో కూడా 30 మంది పసుపు రైతులు నామినేషన్ వేశారు.

# సిరీస్ క్లీన్‌స్వీప్.. 304 పరుగుల తేడాతో

## టీమిండియా అద్భుత విజయం

**- ఐర్లాండ్ మహిళల జట్టుతో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో భారత మహిళల జట్టు అద్భుతం చేసింది.**

**- ఐర్లాండ్‌ను భారీ తేడాతో ఓడించి వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.**



ఏకంగా 304 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. 436 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ జట్టు.. 31.4 ఓవర్లలో 131 పరుగులకే కుప్పకూలిపోయింది.

సారా (41), ఓర్లా (36) మాత్రం కాస్త రాణించారు. టీమిండియా బౌలర్లలో తనూజా 2, దీప్తి 3, సయాలీ 1, సాధు 1, మిన్ను మని 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు మొదట బ్యాటింగ్ కు దిగిన టీమిండియా 435/5 రికార్డు స్కోరు చేసింది. ప్రతికా రావల్ (154), స్మృతీ మంధాన (135) సెంచరీలతో అద్భుత ప్రదర్శన చేశారు. పరుగుల పరంగా చూసుకుంటే టీమిండియా అత్యధిక తేడాతో విజయం సాధించిన మ్యాచ్ ఇదే కావడం విశేషం. అంతకుముందు ఐర్లాండ్‌పైనే 2017లో ఏకంగా 249 పరుగుల తేడాతో భారత్ విజయాన్ని అందుకుంది.

# 'తప్పైపోయింది క్షమించండి.. ఫ్రస్టేషన్ లో మిమ్మల్ని తిట్టేశా!'

## - రిటైర్మెంట్ పై క్రికెటర్ యూటర్న్



"ప్రపంచం మొత్తం స్వార్థంతో నిండిపోయింది. అంతా స్వార్థపరులే. అసలు క్రికెట్ ప్రపంచంలో నిజాయతీ లేదు.ఇకపై ఎప్పటికీ నేను ఏ ఫ్రాంఛైజీకి ఆడాను.

బాయ్ కాట్ చేస్తా. రిటైర్ అయిపోతున్నాను. నేనేంటో దేశవాళీ క్రికెట్ ఆడి చూపిస్తా." అని ఛాలెంజ్ చేశాడో క్రికెటర్.

తీరా కట్ చేస్తే ఒక్కరోజు కూడా కాలేదు ఈ వ్యాఖ్యలు చేసి. అంతలోనే మనుసు మార్చుకున్నాడు సదరు క్రికెటర్. "నేను తిరిగొచ్చేసా, ఏదో ఫ్లోలో అనేశాం. చెప్పింది చేసేస్తామా ఏంటి" అని అంటున్నాడు ఇప్పుడా క్రికెటర్. అలా తాజాగా తన రిటైర్మెంట్ డెసిషన్ పై యూటర్న్ తీసుకున్నాడు. అతడు మరెవరో కాదు పాకిస్థాన్ పేస్ సెన్సేషన్ ఇహ్సానుల్లా.

రీసెంట్ గా జరిగిన పీఎస్ఎల్-10 డ్రాఫ్ట్‌లో ఏ ఫ్రాంఛైజీ కూడా తనను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోవడంతో 22 ఏళ్ల ఇహ్సానుల్లా జనవరి 14న ఆవేదనతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇష్టమొచ్చినట్లు పీఎస్ఎల్ ఫ్రాంఛైజీలపై మండిపడ్డాడు. తనకు ఫ్రాంఛైజీల నుంచి సరైన గుర్తింపు, గౌరవం దక్కలేదని.. ఇకపై ఎప్పటికీ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడనని అన్నాడు. కానీ తాజాగా ఇప్పుడు తన మాటలను వెనక్కితీసుకుంటున్నట్లు పేర్కొన్నాడు ఇహ్సానుల్లా. ఎమోషనల్ లో బాధతో అలా మాట్లాడానని చెప్పిన అతడు, ప్రతిఒక్కరికీ క్షమాపణలు చెప్పాడు.

"రిటైర్మెంట్ ఇవ్వాలని నాకు ఎలాంటి ఆలోచన లేదు. ఎమోషన్ లో నిన్న అలా ప్రకటించేశాను. పీఎస్ఎల్ డ్రాఫ్ట్ లో నన్ను ఎవరూ తీసుకోకపోయేసరికి నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ, నా హెడ్ తో గొడవ అయింది. ఆ ఫ్రస్టేషన్ లోనే రిటైర్మెంట్ చేస్తున్నానని అన్నాను. తప్పైపోయింది క్షమించండి." అని పేర్కొన్నాడు.

తమ మాజీ ఫ్రాంఛైజీ ముల్తాన్ సుల్తాన్స్ మరో అవకాశం ఇస్తే, పీఎస్ఎల్ ఆడుతానని ఆశాభావం వ్యక్తం చేశాడు ఇహ్సానుల్లా. భవిష్యత్ లో తన సేవలు ఎప్పుడు కావాలన్నా, అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించాడు.

కాగా, ఇహ్సానుల్లా పీఎస్ఎల్ 2023లో అద్భుతంగా రాణించాడు. తన ఫ్రాంఛైజీ ఫైనల్ కు అర్హత సాధించడంలో కీలకంగా వ్యవహరించాడు. 7.59 ఎకనామీతో 22 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ టోర్నమెంట్ అవార్డను గెలుచుకున్నాడు. తన అద్భుతమైన ప్రదర్శనతో జాతీయ జట్టుకు కూడా ఎంపికయ్యాడు. ఐదు వైట్ బాల్ మ్యాచెస్ ఆడాడు. 2023లోనే న్యూజిలాండ్ పై హోమ్ సిరీస్ కూడా ఆడాడు. కానీ గాయం వల్ల సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. దీంతో అతడు జట్టుకు దూరమయ్యాడు. ఈ క్రమంలోనే పీఎస్ లోని ఫ్రాంఛైజీలు కూడా అతడిని పక్కనపెట్టాయి. ఎవరూ కూడా కొనుగోలు చేయలేదు.

# 'రోహిత్ రెడీ అయ్యాడుగా!.. మరి నీకేమైంది కోహ్లీ?'



ప్రస్తుతం భారత క్రికెట్ లో దేశవాళీ క్రికెట్ గురించి తీవ్రంగా చర్చజరుగుతోంది. స్టార్ ప్లేయర్లంతా తమ స్థాయి గురించి ఆలోచించకుండా డొమాస్టిక్ క్రికెట్ ఆడాలన్న సూచనలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికే ఫామ్‌లో లేక సతమతమవుతోన్న కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ముంబయి జట్టు తరఫున బరిలోకి దిగడం ఖాయంగానే కనిపిస్తోంది. గిల్, పంత్ కూడా తమ జట్లకు అందుబాటులో ఉంటారని పంజాబ్, దిల్లీ జట్లు తెలిపాయి. అయితే దిల్లీ ప్రాబబుల్స్ లో పంత్ తో పాటు కోహ్లీకి కూడా చోటు ఇచ్చింది. కానీ విరాట్ ఆడతాడా? లేదా? అనేది తెలియడం లేదు. దీంతో ఇప్పుడు కోహ్లీ రంజీ బరిలోకి దిగుతాడా లేడా అనేది క్రికెట్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

ఈ నేపథ్యంలోనే విరాట్ కు కీలక సూచనలు చేశారు డీడీసీఏ ప్రధాన కార్యదర్శి అశోక్ శర్మ. ముంబయి ప్లేయర్లను స్ఫూర్తిగా తీసుకుని దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని వెల్లడించారు. "జనవరి 23న సౌరాష్ట్రతో జరిగే మ్యాచ్ కోసం ప్రాబబుల్స్‌ను రెడీ చేశాం. విరాట్ కోహ్లీ కూడా రంజీ మ్యాచ్ ఆడాలి. అతడి పేరును ప్రాబబుల్స్ లో ఉంచాం. ఎప్పుడు అవకాశం దొరికితే అప్పుడు బరిలోకి దిగాలి. ముంబయి ప్లేయర్లు ఆడుతున్నారు. దిల్లీలో ఇలా జరగట్లేదు. బీసీసీఐ కూడా దేశవాళీ ఆడాలని చెబుతోంది. కాబట్టి విరాట్ కనీసం ఒక్కటైనా ఆడాలి" అని వెల్లడించారు.

ఎలాగో ఆడలేరు కదా?

డీడీసీఏ (%ణణజాా%) అధ్యక్షుడు రోహన్ జైట్లీ కూడా ఈ విషయాన్నే చెప్పారు. జాతీయ జట్టుకు ఆడేటప్పుడు ఎలాగో దేశవాళీలో ఆడలేరు. కనీసం మిగతా సమయంలో అయినా కచ్చింగా పాల్గొనాలి. జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్సీఏ), సెలక్టర్లు వర్క్‌లోడ్ లేకుండా చూడాలి. " అని రోహన్ అన్నారు. కాగా, విరాట్ కోహ్లీ చివరి సారిగా 2012 రంజీ ఆడాడు. ఈ సారి జనవరి 23 నుంచి రంజీ ట్రోఫీ 2025 గ్రూప్ స్టేజ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో ఖాళీ దొరికినప్పుడు దేశవాళీ బరిలో దిగాలనేది బీసీసీఐ పెట్టిన నిబంధన. ఆ మధ్య శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ లాంటి దేశావాళీ క్రికెట్ ఆడనందుకు, వారిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది బోర్డు. దీంతో కొంతమంది ప్లేయర్లు దేశవాళీ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. కానీ కోహ్లీ, రోహిత్, బుమ్రా లాంటి స్టార్లు మాత్రం దేశవాళీకి దూరంగానే ఉంటున్నారు. చూడాలి మరి ఇకనైనా ఆడతారో లేదో.

# టీమిండియా శతకాల మోత.. వన్డే చరిత్రలోనే రికార్డ్ స్కోరు!



టీమిండియా - ఐర్లాండ్ మహిళా జట్ల మధ్య జరుగుతోన్న మూడో వన్డే పలు రికార్డులకు వేదికగా నిలిచింది. ముఖ్యంగా టాస్ నెగ్గి బ్యాటింగ్ కు దిగిన టీమిండియా తొలిసారి వన్డేల్లో 400కిపైగా స్కోర్ చేసింది .

కెప్టెన్ స్మృతి మంధాన ( 80 బంతుల్లో 135 - 12 ఫోర్లు, 7 సిక్సలు), మరో ఓపెనర్ ప్రతీకా రావల్ ( 129 బంతుల్లో 154 - 20 ఫోర్లు, ఒక సిక్స్) సెంచరీలతో అద్భుతంగా చెలరేగారు. వన్‌డౌన్‌లో దిగిన రిచా ఘోష్ ( 10 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 59) దూకుడు ప్రదర్శన చేసింది. దీంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 435 పరుగులు చేసింది.

సాధరణంగా ఇప్పటి వరకు జరిగిన క్రికెట్ లో భారత మహిళా జట్టుకు 370/5 అత్యధిక స్కోరుగా ఉంది. అది కూడా ఐర్లాండ్ జట్టుపైనే రీసెంట్ గానే జనవరి 12న చేసింది. ఆ రికార్డు నమోదై మూడు రోజులు కూడా కాలేదు.. అంతలోనే ఇప్పుడు మరోసారి ఆ రికార్డును బ్రేక్ చేసి 435/5 చేసింది. మొత్తం ప్రపంచ వన్డే క్రికెట్ లో ఇది నాలుగో అత్యధిక స్కోర్. ఇక 2018లో ఐర్లాండ్ జట్టుపైనే న్యూజిలాండ్ కూడా 491/4 చేసింది. ఇది వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యధిక స్కోర్. ఈ స్కోర్ ను ఇంకా ఎవరూ బీట్ చేయలేదు.

ఆరో అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యంగా

మొదటి బంతి నుంచే దూకుడు ప్రదర్శించిన స్మృతి మంధాన కెరీర్‌లో పదో సెంచరీని కంప్లీట్ చేసింది. ఈ క్రమంలో భారత్ తరఫున ఫాస్టెస్ట్ సెంచరీని బాదిన బ్యాటర్‌గా రికార్డుకెక్కింది. 70 బంతుల్లోనే ఈ మార్క్ టచ్ చేసింది. మంధానకు ఇది వరుసగా రెండో సెంచరీ. ఇక ఇదే మ్యాచ్ లో ప్రతీకా రావల్ కూడా శతకం బాది.. కెరీర్ లో తన తొలి సెంచరీని సాధించింది. 100 బంతుల్లో దీన్ని సాధించింది. ఆ తర్వాత మరో 27 బంతుల్లోనే ఇంకో హాఫ్ సెంచరీ కూడా చేసింది. అయితే మొదటి వికెట్‌కు మంధాన - ప్రతీకా రావల్ కలిసి 233 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఇది మహిళల వన్డే హిస్టరీలో ఆరో అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యంగా రికార్డుకెక్కింది.

వీరబాదుడే..

ఇక ఇన్నింగ్స్ లో రిచా ఘోష్ కూడా వీరబాదుడే. ప్రతీకా - రిచా జోడీ కలిసి కేవలం 12 ఓవర్లలోనే 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రిచా ఔట్ అయ్యాక.. తేజల్ హసబ్నిస్ (28)తో కలిసి ప్రతీకా మరో 50 పరుగుల పార్ట్నర్ షిప్ నెలకొల్పింది. దీంతో టీమిండియా స్కోరు బోర్డు 400ం పరుగులు దాటేసింది. మొత్తంగా 435 చేసింది. ఐర్లాండ్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపించలేకపోయారు. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2 వికెట్లు పడగొట్టగా .. కెల్లీ, ఫ్రేయా, డెంప్సీ తలో వికెట్ దక్కించుకున్నారు.

# జకోవిచ్ అదరహో 430.. టెన్నిస్ దిగ్గజ

## ఫెదరర్ ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్



సెర్బియా స్టార్ ప్లేయర్ నొవాక్ జకోవిచ్ మరోసారి అదిరే ప్రదర్శన చేశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు. రెండో రౌండ్‌లో పోర్చుగల్ ప్లేయర్ జైమీ ఫరియాపై విజయం సాధించాడు.

6-1, 6-7 (4), 6-3, 6-2 తేడాతో గెలుపొందాడు. కాగా, జకోవిచ్ మూడో రౌండ్‌లో థామస్ మచాక్‌తో తలపడనున్నాడు.

అతడి రికార్డ్ బ్రేక్

నొవాక్ జకోవిచ్ ఈ క్రమంలోనే 'ఓపెన్ ఎరా' ప్రొఫెషనల్ టెన్నిస్‌లో ఓ అద్భుతమైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకు టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ 429 మ్యాచులు ఆడి.. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

ఇప్పుడా రికార్డును జకోవిచ్ బ్రేక్ చేశాడు. ఫెదరర్ 429 మ్యాచులు ఆడితే.. జకోవిచ్ తాజాగా 430 మ్యాచ్‌లు కంప్లీట్ చేసుకున్నాడు. కాగా, ఇప్పటివరకు జకోవిచ్ 24 గ్రాండ్‌స్లామ్‌లను టైటిల్ ను ముద్దాడు. ఇందులో 10 ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్స్ ఉండగా, 3 ఫ్రెంచ్ ఓపెన్, 7 వింబుల్డెన్, 4 యూఎస్ ఓపెన్‌లు కూడా ఉన్నాయి. ఈ సారి ఎలాగైనా మళ్లీ విజయం సాధించి కెరీర్ లో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ ను ఖాతాలో వేసుకోవాలని పట్టుదలతో ఉన్నాడు జకోవిచ్.

రెండో రౌండ్ లో గెలవడం సహా ఫెదరర్ అత్యధిక మ్యాచుల రికార్డును బ్రేక్ చేయడంపై సంతోషం వ్యక్తం చేశాడు జకోవిచ్. "టెన్నిస్ ఆడటాన్ని ప్రేమిస్తాను. పోటీని మరింత ఆస్వాదిస్తాను. ఎప్పుడైనా 100 శాతం అత్యుత్తమ ప్రదర్శన చేయడానికే ప్రయత్నిస్తాను.'ఓపెన్ ఎరా' ప్రొఫెషనల్ టెన్నిస్ చరిత్రలో అత్యధిక గ్రాండ్‌స్లామ్‌లను సాధించిన ప్లేయర్‌గా ఉండటం నాకు గర్వంగా అనిపిస్తుంది. ఇప్పుడు మరో అద్భుతమైన రికార్డును కూడా సాధించడం ఆనందంగా ఉంది" అని జకోవిచ్ హర్షం వ్యక్తం చేశాడు.

# RCB కెప్టెన్ స్మృతి ఫాస్టెస్ట్ సెంచరీ.. ఒక్క దెబ్బకు నాలుగు రికార్డులు



రాజ్‌కోట్ వేదికగా ఐర్లాండ్‌తో జరుగుతోన్న మూడో వన్డేలో టీమ్‌ఇండియా కెప్టెన్ స్మృతి మంధాన అదరగొట్టింది. సూపర్ ఫాస్ట్ సెంచరీతో చెలరేగి ఆడింది. వన్డేల్లో తక్కువ బంతుల్లోనే శతకం బాదిన భారత తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది.

70 బంతుల్లో 100 పరుగులు చేసి, అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత మహిళా క్రికెటర్ ?గా రికార్డుకెక్కింది. ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడో వన్డే సందర్భంగా స్మృతి మంధాన ఈ ఘనతను సాధించింది. అంతేకాకుండా ఇదే మ్యాచ్ లో తన ధనాధన్ ఇన్నింగ్ తో మరిన్ని అరుదైన రికార్డులను కూడా తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో పది సెంచరీలు సాధించిన భారత తొలి మహిళా క్రికెటర్‌గా, మొత్తంగా నాలుగో ప్లేయర్‌గా ఘనత సాధించింది. వన్డే ఫార్మాట్ లో మిథాలీ రాజ్ తర్వాత.. 500ం బౌండరీలు బాదిన రెండో భారత మహిళా బ్యాటర్‌గా నిలిచింది. మహిళల వన్డే క్రికెట్ లో అత్యధిక సిక్స్ లు(52) బాదిన ప్లేయర్ గానూ హర్మన్ ప్రీత్ కౌర్ తో సమంగా నిలిచింది. ఓవరాల్ గా అత్యధిక సిక్స్ ల జాబితాలో ఆరో స్థానంలో నిలిచింది. ఇందులో వెస్టిండీస్ ఆల్ రౌండర్ డియాంద్ర డాటిన్ 89 సిక్స లతో అగ్రస్థానంలో ఉంది.

కెప్టెన్‌గా, బ్యాటర్‌గా ..

ఐసీసీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఐర్లాండ్ మహిళా క్రికెట్ జట్టు.. ప్రస్తుతం భారత్ లో పర్యటిస్తోంది. ప్రస్తుతం జరుగుతోన్న మూడు వన్డేల సిరీస్‌కు రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ దూరమైంది. దీంతో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సారథ్య బాధ్యతలు స్వీకరించింది. ఈ క్రమంలోనే కెప్టెన్‌గానూ, బ్యాటర్‌గానూ స్మృతి అదిరే ప్రదర్శన చూపుతోంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో తొలి రెండు వన్డేలు గెలిచిన టీమిండియా.. సిరీస్‌ను 2-0తో దక్కించుకుంది. ఈ రెండు మ్యాచ్‌లలో స్మృతి మంధాన వరుసగా 41, 73 పరుగులు చేసింది. జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించింది. ఇప్పుడు తాజాగా జరుగుతోన్న మూడో వన్డేలోనూ స్మృతి తన ఫామ్‌ను కొనసాగించింది. 70 బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకుంది. ఉమెన్ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించిన తొలి భారత క్రికెటర్ గా నిలిచింది. మొత్తంగా ఈ మ్యాచ్‌లో 80 బంతులు ఎదుర్కొన్న స్మృతి.. 12 ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 135 పరుగులు చేసింది. ఇక ఐర్లాండ్ బౌలర్ ఓర్లా ప్రెండెర్‌గాస్ట్ బౌలింగ్‌లో అవా కానింగ్‌కు క్యాచ్ ఇచ్చి స్మృతి ఔట్ అయింది.

ఇక ఇదే మ్యాచ్ లో మరో ఓపెనర్ ప్రతికా రావల్ కూడా సెంచరీతో మెరిసింది. 129 బంతులు ఎదుర్కొన్న ఆమె 154 పరుగులు సాధించింది. ఏకంగా 20 ఫోర్లు, ఒక సిక్స్ బాదింది.

వన్డే క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన భారత మహిళా ప్లేయర్లు

1. స్మృతి మంధాన- ఐర్లాండ్‌పై- రాజ్‌కోట్(2025)- 70 బంతుల్లో సెంచరీ
2. హర్మన్‌ప్రీత్ కౌర్- సౌతాఫ్రికాపై- బెంగళూరు(2024)- 87 బంతుల్లో సెంచరీ
3. హర్మన్‌ప్రీత్ కౌర్- ఆస్ట్రేలియాపై- డెర్బీ(2017)- 90 బంతుల్లో సెంచరీ
4. జెమీమా రోడ్రిగ్స్- ఐర్లాండ్ పై - రాజ్‌కోట్(2025)- 90 బంతుల్లో సెంచరీ
5. హర్లీన్ డియోల్- వెస్టిండీస్‌పై-వడోదర(2024)- 98బంతుల్లో సంచరీ

వన్డేల్లో అత్యధిక శతకాలు బాదిన మహిళా క్రికెటర్లు

మెగ్ లానింగ్- 15, సుజీ బేట్స్- 13, టామీ బీమౌంట్- 10, స్మృతి మంధాన- 10, చమరి ఆటపట్టు- 9,
చార్లెట్ ఎడ్వర్డ్స్- 9, నాట్ సీవర్ బ్రంట్- 9.

# 'లేడీ ఫ్యాన్స్ మీ చుట్టూ ఉన్నప్పుడు ఫీలింగ్ ఏంటి?'

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంతర్జాతీయ స్థాయిలో మహీకి ఎంతటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుందో తెలిసిందే.

ప్రపంచ వ్యాప్తంగా క్రీడాభిమానులే కాకుండా, ఇతర జట్లలోని ప్లేయర్స్ కూడా అతడిని ఆరాధిస్తారు. మహీ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించి నాలుగేళ్లు దాటేసిన, ఇంకా అతడి క్రేజ్ ఇంకా ఏ మాత్రం తగ్గలేదు. అతడు ఎక్కడికి వెళ్లినా, కనిపించినా.. ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు ఫ్యాన్స్ ఉత్సాహం చూపిస్తూ ఎగబడతారు. ఇంకా చెప్పాలంటే అతడి లేడీ ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఎక్కువే. మరి లేడీ ఫ్యాన్స్ ను మహీ ఎలా డీల్ చేస్తాడో తెలుసా? వారంతా తన చుట్టూ ఉంటే ఎలా ప్రవర్తిస్తాడో తెలుసా? ఈ ప్రశ్నలకు తాజాగా మహీనే స్వయంగా చెప్పాడు.

ఓ ప్రమోషనల్ ఈవెంట్ కు హాజరైన ధోనీని.. "మీ చుట్టూ మహిళా ఫ్యాన్స్ ఉంటే మీరేం చేస్తారు? అప్పుడు మీ భార్య మీ పక్కనే ఉండాలని మీరు అనుకుంటారా?" అని అడిగారు. దానికి మహీ సమాధానమిస్తూ.. "ఆమె ఎప్పుడూ నా పక్కనే ఉంటుంది. ఒకవేళ తను నా పక్కనే లేకపోయినా.. ఆమె నా పక్కనే ఉన్నట్లు భావిస్తాను. అదే మంచిది కూడా. నేను సేఫ్ గా ఉండాలంటే అలా భావించడమే కరెక్ట్". అని నవ్వుతూ చెప్పుకొచ్చాడు.

కాగా, మహీ తన భార్య సాక్షిని 2010, జులై 4న డెహ్రాడూన్ లో వివాహం చేసుకున్నాడు. చిన్నప్పుడు వీరిద్దరు స్కూల్ మేట్స్. ఆ తర్వాత ఎవరి దారిలో వారు వెళ్లిపోయారు. అనంతరం 2007లో ఈడెన్ గార్డెన్స్ లో పాకిస్థాన్ తో జరగబోయే మ్యాచ్ కోసం కోల్ కతాలోని తాజ్ బెంగాల్ హోటల్ కు వెళ్లాడు మహీ. అక్కడే సాక్షిని కలిసి ప్రేమలో పడ్డాడు ధోనీ.

ఆ తర్వాత వీరిద్దరు పెళ్లి చేసుకున్నారు. ఇకపోతే ప్రస్తుతం ధోనీ



ఐపీఎల్ లో ఆడుతున్నాడు. 2025 సీజన్ కోసం సీఎస్కే అతడిని రూ.4కోట్లకు రిటైన్ చేసుకుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**